విశాలాంధ్ర

తిరుపతి జిల్లా

చిత్తూరు జిల్లా

శనివారం 01 ఫిబ్రవరి 2025 8 పేజీలు

గద్దర్ ఒక గొప్ప విప్లవ సాంస్కృతిక సేనాని

- పద్మ అవార్డుల పేరుతో గద్దర్‌ను విమర్శించడం బండి సంజయ్‌కు మంచి కాదు
- సిపిఐ, ఆంధ్రప్రదేశ్ ప్రజానాట్యమండలి హెచ్చరిక

ప్రజా వాగ్గేయకారుడు ప్రజా యుద్ధ నౌక గద్దర్ వ్యక్తీ కాదని ఒక ప్రజా సాంస్కృతిక విప్లవ సేనాని అని అలాంటి గొప్ప కళాకారున్ని కేంద్ర సహాయక మంత్రి బండి సంజయ్ విమర్శించడం మంచిది కాదని, సీపీఐ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు ఏ.రామానాయుడు, ఆంధ్రప్రదేశ్ ప్రజానాట్యమండలి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి చిన్నం పెంచలయ్య హెచ్చరించారు. శుక్రవారం స్థానిక బైరాగి పట్టెడ లోని సిపిఐ కార్యాల యంలో గద్దర్ జయంతి సందర్భంగా ఆంధ్రప్రదేశ్ ప్రజానాట్యమండలి ఆధ్వర్యంలో గద్దర్ చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించి పాటల నీరాజనంతో జయంతి ఉత్సవాలను నిర్వహించారు.

- వార్త మెయిన్‌లో

ఫిబ్రవరి 4న....

రథసప్తమికి వైభవంగా ఏర్పాట్లు

<u>ఫిబ్రవరి 3 నుండి 5వ తేది వరకు ఎస్ఎస్‌డి టోకెన్ల జారీ నిలిపివేత</u>

<u>టీటీడీ చైర్మన్ బీ.ఆర్.నాయుడు</u>

ఫిబ్రవరి 4వ తేది రథసప్తమి (సూర్య జయంతి) సందర్భంగా తిరుమలలో అంగరంగ వైభవంగా ఏర్పాట్లు చేస్తున్నట్లు టీటీడీ చైర్మన్ బి.ఆర్.నాయుడు తెలిపారు. గత అనుభవాల దృష్ట్యా భక్తులకు ఇబ్బంది తలెత్తకుండా పటిష్ట భద్రతా ఏర్పాట్లు చేస్తున్నట్లు తెలియజేశారు. రథ సప్తమి రోజున 2 - 3 లక్షల మంది భక్తులు తిరుమలకు వస్తారని అంచనా వేస్తున్నట్లు పేర్కొన్నారు. తిరుమల లోని అన్నమయ్య భవనంలో చైర్మన్ అధ్యక్షతన శుక్రవారం టీటీడీ ధర్మకర్తల మండలి సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో రథ సప్తమి ఏర్పాట్ల గురించి చైర్మన్ వివరించారు.

- వివరాలు మెయిన్‌లో

ఎస్సీ,ఎస్టీ సబ్ ప్లాన్ నిధులు

దుర్వినియోగం కాకుండా చూడాలి

- దళిత హక్కుల పోరాట సమితి రాష్ట్ర కార్యదర్శి కరవది సుబ్బారావు

- వార్త మెయిన్‌లో

నేడు సామాజిక పింఛన్లు పంపిణీ

- జిల్లా లో 2,66,491 మంది ఫించన్ దారులకు రూ. 113.20 కోట్లు పంపిణీ - జిల్లా కలెక్టర్

- వార్త 2లో

కోడూరులో తీగలాగితే

తిరుపతిలో డొంక కదిలింది

- తిరుపతి దామినీడు ఇందిరమ్మ కాలనీలో నకిలీ మద్యం తయారీ ముఠా గుట్టు రట్టు

2

3న డిప్యూటీ మేయర్ ఎన్నికలు

- ఏర్పాట్లను పరిశీలించిన జేసి,ఎన్నికల ప్రిసైడింగ్ అధికారి శుభం బన్సల్

విశాలాంధ్ర - తిరుపతి కలెక్టరేట్ : రాష్ట్రంలోని పలు జిల్లాలలో డిప్యూటీ మేయర్ ల ఎన్నికల నిర్వహణకు రాష్ట్ర ఎన్నికల సంఘం ఆదేశాల మేరకు తిరుపతి జిల్లా నందు తిరుపతి మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలో ఖాళీగా ఉన్న డిప్యూటీ మేయర్ పరోక్ష ఎన్నిక కార్యక్రమ ప్రత్యేక సమావేశం ఫిబ్రవరి 3వ తేదీన నిర్వహించనున్న నేపథ్యంలో ఎలెక్షన్ అథారిటీ, డైరెక్టర్ మునిసిపల్ అడ్మిని స్ట్రేషన్ జెసిని సదరు ఎన్నికల నిర్వహణ

2

నేడు సామాజిక పింఛన్లు పంపిణీ

విశాలాంధ్ర-చిత్తూరు: రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా అమలు చేస్తున్న ఎన్టీఆర్ భరోసా సామాజిక పింఛన్లు పంపిణీ కార్యక్రమం శనివారం లబ్ధిదారుల ఇంటి వద్దకే ఉ. 6 గంటల నుంచి పంపిణీ చేసేలా సంబంధిత అధికారులు పర్యవేక్షిం చాలని జిల్లా కలెక్టర్ సుమిత్ కుమార్ ఆదేశించారు. శుక్రవారం టెలికాన్ఫరెన్స్ ద్వారా శనివారం పంపిణీ చేసే ఎన్టీఆర్ భరోసా సామాజిక పెన్షన్లు పంపిణీకి సంబంధించి ఎంపీడీఓలు, మున్సిపల్ కమిషనర్లు ఇతర సంబంధిత అధికారులతో సమీక్ష నిర్వహిం చారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ ఎన్టీఆర్ భరోసా సామాజిక పెన్షన్ల పంపిణీ లో భాగంగా శనివారం లబ్ధిదారుల ఇంటి వద్దనే పెన్షన్ మొత్తాన్ని ఉదయం 6 గంటల నుండి పంపిణీ చేసేందుకు అన్ని చర్యలు చేపట్టాలని ఆదేశిం చారు.జిల్లాలో 2,66,491 మంది ఫించన్ దారులకు రూ. 113.20 కోట్లు ఫిబ్రవరి మాసంలో పింఛన్ల పంపిణీ చేయాలని ఒకటో తారీకు ని 100 శాతం పంపిణీ చేసేలా అందుకు అనుగుణంగా అధికారులు అందరూ చర్యలుతీసుకోవాల న్నారు. అలాగే ఫించన్ పంపిణీకి నిర్దేశించిన సిబ్బంది తప్పకుండా శనివారం ఉదయం 6 గంటలకు పెన్షన్ల పంపిణీ ప్రారంభించాలన్నారు. ఫించన్ పంపిణీ దారులకు మొదటి 4 గంటలలోపు పంపిణీ పూర్తిచేసేలా ఏర్పాట్లు చేసుకోవాలని ఎక్కడా ఏ ఒక్కపొరపాటు జరగకుండా ఫించన్లు పంపిణీ పారదర్శకంగా పకడ్బందీగా జరగాలనికలెక్టర్ స్పష్టం చేశారు. గత నెలలలో వివిధ కారణాలతో ఫించన్ తీసుకొని వారికి ఈ నెలలో మొత్తం ఫించన్ పంపిణీ చేయ బడునన్నారు. ఎంపిడిఓలు, మునిసిపల్ కమిషనర్‌లు పగడ్బందీగా పింఛన్ల పంపిణీ కార్యక్రమం జరిగేలా పర్యవేక్షించాలని కలెక్టర్ ఆదేశించారు.

తిరుపతిలో డొంక కదిలింది

విశాలాంధ్ర - తిరుపతి కలెక్టరేట్ : తిరుపతి రూరల్ దామినేడు ఇందిరమ్మ కాలనీలో శుక్రవారం సెబ్ అధికారులు మెరుపు దాడి చేయడంతో దామినీడు ఇందిరమ్మ కాలనీ ఒక్కసారిగా ఉలిక్కి పడింది. వివరాల్లోకెళితే. ఇటీవల అన్నమయ్య జిల్లా రైల్వే కోడూరులో నకిలీ మద్యం పట్టుబడటంతో సెబ్ అధికారులు మరింత లోతుగా విచారించడంతో కొన్ని దిగ్భ్రాంతికర విషయాలు బయటపడ్డాయి. దామినేడు ఇందిరమ్మ గృహాలు వద్ద గల బి బ్లాక్ 61వ నెంబర్ ఇంటి వద్ద నకిలీ మద్యం తయారీ ముఠా గుట్టు రట్టయింది. స్పిరిట్, నకిలీ లేబుల్స్ తో బ్రాండెడ్ మద్యం తయారు చేసి తిరుపతి, రైల్వే కోడూరు పరిసర ప్రాంతాల్లో బెల్ట్ షాపులకు ముఠా సరఫరా చేస్తున్నారు. స్పిరిట్ క్యాన్లు23, నకిలీ లేబుల్స్, 6955 ఖాళీ బాటిళ్ల ను సెబ్ పోలీసులు స్వాధీనం చేసుకున్నారు. ఈ కేసులో సూత్రధారులైన ఎంఆర్ పల్లెకు చెందిన చికెన్ శ్రీను, మహేష్, అయ్యప్పలు అరెస్ట్ కాగా కడప జిల్లా టీ.సుండుపల్లి మండల, గ్రామానికి చెందిన ప్రధాన సూత్రధారి వెంకటరమణ, జయబాబు పరారీలో ఉన్నారు. ఈ దాడుల్లో కడప, చిత్తూరు ఎక్సైజ్ సూపరింటెండెంట్స్ నాగమల్లేశ్వర రెడ్డి, చంద్రశేఖర్ రెడ్డి పాల్గొన్నారు. ఏది ఎలా ఉన్నా 2020 నుండి నకిలీ ముఠా తమ దందా సాగుతున్నప్పటికీ పోలీసులు గుర్తించకపోవడం వెనుక పలు అనుమానాలు వ్యక్తం అవుతున్నాయి.

3న డిప్యూటీ మేయర్ ఎన్నికలు

(మొదటి పేజీ తరువాయి) ప్రిసైడింగ్ అధికారిగా నియమించగా శుభం బన్సల్ స్థానిక ఎస్వీ యూనివర్సిటీ సెనేట్ హాల్ నందు పలు ఏర్పాట్లపై సంబంధిత సిబ్బంది, అధికారులతో సమీక్షించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ తగినంత బందోబస్తు ఏర్పాటు, హాల్ నందు సీటింగ్ ఏర్పాట్లు, మీడియా ఏర్పాట్లు తదితర అంశాలు నిబంధనల మేరకు ఉండాలని, అలాగే ఎన్నికల ప్రక్రియ పూర్తి వీడియో రికార్డింగ్ ఉండాలని సూచించారు. సంబంధిత పార్టీ ప్రతినిధులు విప్ జారీ ప్రతులను సంయుక్త కలెక్టర్ కి ఫిబ్రవరి రెండవ తేదీ ఆదివారం ఉదయం 9 గంతల నుండి 11 గంటల లోపు అందజేయాల్సి ఉంటుందని, కలెక్టరేట్ నందు జేసీ చాంబర్ నందు వారు అందుబాటులో ఉంటారని తెలిపారు. ఫిబ్రవరి మూడో తేదీ ప్రత్యేక సమావేశం 11 గంటలకు నిర్వహించనున్న నేపథ్యంలో సంబంధిత కౌన్సిలర్లు, ఎక్స్ అఫీషియో సభ్యులు ఉదయం 11 గంటల కంటే ముందుగా సెనేట్ హాల్ నందు హాజరు కావాలని, సెల్ ఫోన్లు అనుమతి లేదని, ఐడి కార్డు తీసుకురావలసి ఉంటుందని ఎన్నికల నిర్వహణ అధికారి సూచించారు. ఈ కార్యక్రమంలో అదనపు ఎస్పీ రవి మనోహర చారి, డిప్యూటీ మున్సిపల్ కమిషనర్ అమరయ్య, జిల్లా సమాచార పౌర సంబంధాల అధికారి బాల కొండయ్య, మున్సిపల్ కార్పొరేషన్ సెక్రటరీ, తాసిల్దార్ అర్బన్ భాగ్యలక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

ప్రతి రోజూ తడి, పొడి చెత్త వేర్వేరుగా సేకరించండి : కమిషనర్

విశాలాంధ్ర - తిరుపతి : తిరుపతి నగరపాలక సంస్థ పరిధిలోని గృహాల వద్ద, వాణిజ్య సముదాయాల్లోను ప్రతి రోజూ తడి, పొడి చెత్త వేర్వేరుగా సేకరిం చాలని కమిషనర్ మౌర్య పారిశుద్ధ్య సిబ్బందిని ఆదేశించారు. నగరపాలక సంస్థ పరిధిలోని 33వ వార్డు స్కావెంజర్స్ కాలని, రైల్వే కాలని, తదితర ప్రాం తాల్లో కార్పొరేటర్ దూది కుమారి, హెల్త్, ఇంజినీరింగ్, ప్లానింగ్ అధికారులతో కలసి శుక్రవారం ఉదయం తనిఖీలు నిర్వహించారు. వార్డులోని ప్రజలతో మాట్లాడి సమస్యలు తెలుసుకున్నారు. ఈ సందర్భంగా కమిషనర్ మాట్లాడుతూ నగరంలోని అన్ని ప్రాంతాల్లోని గృహాలకు, వాణిజ్య సముదా యాలకు ప్రతి రోజు వాహనాలు వెళ్లి తడి, పొడి చెత్త వేర్వేరుగా సేకరించాలని అన్నారు. ప్రజలు చెత్తను ఎక్కడపడితే అక్కడ పడేయకుండా తమ సిబ్బందికి అందిం చాలని అన్నారు. దుకాణాల వద్ద చేత బుట్టలను పరిశీలించారు. ప్లాస్టిక్ విని యోగం తగ్గించాలని, ప్రతి ఒక్కరు చెత్త బుట్టలు వాడాలని అన్నారు. మురుగు కాలువలు మరమ్మత్తు చేసేందుకు ప్రణాళికలు సిద్ధం చేయాలని అధికారులను ఆదేశించారు. స్కావెంజర్స్ కాలని వాసులకు కావాల్సిన అన్ని మౌలిక సౌకర్యాలు కల్పించాలని అన్నారు. కమిషనర్ వెంట సూపరింటెండెంట్ ఇంజినీర్ శ్యాంసుందర్, మునిసిపల్ ఇంజినీర్ తులసి కుమార్, డి.ఈ.రాజు, ఏసిపి బాలాజి, శానిటరీ సూపర్ వైజర్ చెంచయ్య, తదితరులు ఉన్నారు.

డ్రోన్ వాడకంపై రైతులకు అవగాహన

విశాలాంధ్ర-పలమనేరు: రూరల్ మండలం కల్లాడు రైతు సేవా కేంద్రము పరిధిలోని రెడ్డెప్ప కు చెందిన తీపి మొక్క జొన్న పంటలలో డ్రోన్ల వాడకం గురించి మండల వ్యవసాయాధికారి సంధ్య రైతులకు అవగాహన కార్యక్ర మం శుక్రవారం నిర్వహించారు.. ఈ కార్యక్రమంలో డ్రోన్ ద్వారా తీపి మొక్కజొన్న పంటకు 'నానో డాప్' ఎరువును పిచికారి చేసి వినియోగంలో మెళుకువలు గురించి రైతులకు తెలిపారు. ఈ సందర్భంగా సంధ్య మాట్లాడుతూ ప్రస్తుతం కూలీల కొరత కారణంగా పంటలకు సరైన సమయంలో మందులు, ఎరువుల పిచికారి అనేది రైతులకు చాలా కష్టముగా తయారయ్యిందన్నారు .కావున సరైన సమయంలో పంటలకు మందులు, ఎరువుల పిచికారి చేయక దిగుబడులపై ప్రభావం పడి రైతు ఆర్థికంగా నష్ట పోతున్నారన్నారు. కొన్ని రకాల పంటలు అనగా టమోట, బీన్స్, మొక్కజొన్న వంటి పంటలకు స్టాకింగ్ ఉండటం వలన పంటల మధ్యలో వెళ్లి పురుగుమందులు పిచికారికి సాధ్య కష్టమవుతున్నది. పై సమస్యలు అధికమించదానికి కేంద్ర ప్రభుత్వము డ్రోన్లు పరిచయం చేస్తూ, కోనుగోళ్ళకు రాయితీలు కల్పిస్తుందన్నారు. డ్రోన్ వినియోగం వల్ల రైతులకు సమయం ఆదా అవుతుంది. ఖర్చు కూడా తగ్గుతుందన్నారు.మందు పిచికారికి వాడే నిటిని సగం వరకు తగ్గించ వచ్చునని సాధార ణ స్ప్రేయర్లుతో 1 ఎకరం పిచికారికి కూలీలు స్ప్రేయర్ ఖర్చు దాదాపు 800-1000 రూపాయల వరకు ఖర్చు కాగా డ్రోన్ ద్వారా పిచికారి చేయడం వలన ఎకరానికి 500 రూపాయలు మాత్రమే అవుతుందన్నారుసాంప్రదాయ పద్ధతిలో పురుగు మందులు పిచి కారి చేయడం వల్ల ఆరోగ్యంపై ప్రభావం చూపుతుంది. కాని డ్రోన్లు వాడకం దీనిని నివారించ వచ్చు న్నారు. 10 లీటర్లు సామర్థ్యం కలిగిన డ్రోన్ ఖరీదు దాదాపు 6-10 లక్షల వరకు ఉంటుంది. వాటికి కేంద్రప్రభుత్వం 50 నుండి 80 శాతం వరకు రాయితీ కల్పిస్తుంది . కావున "రైతులు గ్రూపులుగా ఏర్పడి డ్రోన్ పరికరాలు వ్యవసాయశాఖ ద్వారా పొందవచ్చునని తెలిపారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ సిబ్బంది,గ్రామ రైతులు, పాల్గొన్నారు.

శ్రీహరికోట స్పేస్ సెంట్రల్ స్కూల్‌లో ఘనంగా 51వ వార్షికోత్సవం

విశాలాంధ్ర -సూళ్లూరుపేట : శ్రీహరికోటలోని స్పేస్ సెంటర్ స్కూల్ నందు 51 వార్షికోత్సవ కార్యక్రమాన్ని శ్రీహరికోట లోని ఎంఆర్ కురూపు ఆడిటోరియం నందు ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్ర మానికి ముఖ్య అతిథులుగా సంతాను భటా చార్య, షారు డైరెక్టర్ ఆర్ముగం రాజరాజన్ పాల్గొన్నారు. వారి చేతుల మీదగా జ్యోతి ప్రజ్వలన కార్యక్ర మాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా సైన్స్ అండ్ టెక్నాలజీ మీద ముఖ్య అతిథులు విద్యార్థులకు వివరించారు. విద్యార్థులచే ఏర్పాటుచేసిన సాంస్కృతి కార్యక్రమాలు అందర్నీ ఓకే అది ఇది చేతుల మీదగా విద్యార్థులకు బహు మతులు అందజేశారు. ఈ కార్యక్రమంలో షార్ కంట్రోలర్ ఎం. శ్రీనివాసులురెడ్డి, అసిస్టెంట్ డైరెక్టర్ సయ్యద్ హమీద్, ముత్తు చే జీఎన్, డైరెక్టర్లు, ఎంప్లాయిస్, ఉపాధ్యాయులు ,విద్యార్థిని విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

సమాచారాన్ని విజ్ఞానంగా మార్చు కోవాలి

విశాలాంధ్ర - పలమనేరు: విద్యార్థులు తమకు అందిన సమాచారాన్ని విజ్ఞానంగా మార్చుకొని జీవితాలను దిద్దుకో వాలని బెంగుళూరుకు చెందిన జాప్ స్పాట్ సంస్థ అధినేత ముఖేష్ సింగ్ పిలుపునిచ్చారు. శుక్రవారం స్థానిక బాలికల గురుకుల పాఠశాల విద్యార్థినులకు అమృతభారతి ఫౌండేషన్ వారు

లక్షరూపాయల విలువయిన విద్యా సామాగ్రి ఉచితంగా అందించారు. ఈ సందర్భంగా ఆయన మంట్లాడుతూ... ప్రణాళికా బద్ధంగా చదివితే మంచి ఫలితాలు వస్తాయన్నారు . తెలుగు సాహిత్య సాంస్కృతిక సమితి అధ్యక్షులు పి. తులసి నాధం నాయుడు మాట్లాడుతూ విద్యార్థులు చదువుతో బాటు సామాజిక బాధ్యతను పెంపొందించుకోవాలన్నారు. అమృత భారతి ఫౌండేషన్ అధినేత ప్రకాష్ రెడ్డి మాట్లాడుతూ గ్రామీణ విద్యా వికాసానికి, పిల్లల వ్యక్తిత్వ ఉన్నతికి తమ సంస్థ పనిచేస్తుందన్నారు. శతావదాని ఆముదాల మురళి మాట్లాడుతూ లక్ష్యాలను ఏర్పరచుకొని, వాటి సాధనకు నిరంతరం కృషి చేయాలన్నారు. ఇష్టంగా చదివితే కష్టం ఉండదన్నారు. అనంతరం పాఠశాల ఆవరణంలో పండ్లమొక్కలు నాటారు. ప్రిన్సిపాల్ ప్రశాంతి పేదపిల్లలకు ఇలా తోడ్పాటునం దించిన ందుకు అందరికీ కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంర లోకేష్, హేమంత్ ఉపాధ్యాయిమలు పాల్గొన్నారు.

DOCUMENT MISSING

E.HARISHBABU, S/o E.R. Sekhar, Residing at Plot No. 105, CPR Hill Ridge, Madhura Nagar, Tirumala Bypass Road, Tirupati Urban Mandal, Tirupati District, A.P. I have lost my Original Registered Sale Deed Documents No. 5265/2015, Dated : 11-09-2015, 1827/2015,Dated:25-03-2015 from shifting my House in Tirupati, if anybody found please **Contact : 9010414777.**

VASTU HOUSING FINANCE

వాస్తు హౌసింగ్ ఫైనాన్స్ కార్పొరేషన్ లిమిటెడ్

యూనిట్ 203 & 204, 2 వ అంతస్తు, "ఎ" వింగ్, నవభారత్ ఎస్టేట్, జకారియా బందర్ రోడ్, సేవ్రి (వెస్ట్), ముంబై 400015. మహారాష్ట్ర.

సిఐఎన్ నం. : యు65922ఎంహెచ్2005పిఎల్‌సి272501

స్వాధీనత ప్రకటన

సెక్యూరిటైజేషన్ & రీ కన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అసెట్స్ & ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్టు చట్టం -2002 క్రింద మరియు సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) నిబంధనలు-2002 నిబంధన 9తో చదివే సెక్షన్ 13(12) కింద అతనికి సంక్రమించిన అధికారాలను ఉపయోగించి వాస్తు హౌసింగ్ ఫైనాన్స్ కార్పొరేషన్ లిమిటెడ్ అధీకృత అధికారిగా ఈ దిగువ సంతకందారు ఈ కింద పేర్కొన్న రుణగ్రహీతలకు సదరు నోటీసు అందిన తేదీ నుండి 60 రోజుల్లోగా సంబంధిత నోటీసులో పేర్కొన్న బకాయిలను తిరిగి చెల్లించవలసిందిగా ఈ కింద పేర్కొన్న తేదీన డిమాండ్ నోటీసు జారీచేయడమైనది. రుణగ్రహీతలు బకాయి మొత్తాన్ని తిరిగి చెల్లించడంలో విఫలమైనందున పైన పేర్కొన్న చట్ట నిబంధనల్లో నిబంధనల 9తో చదివే సెక్షన్ 13(4) క్రింద సంక్రమించిన అధికారాలను వినియోగించి ఈ కింద వివరించబడిన ఆస్తిని దిగువ సంతకందారు ఈ కింద వివరించిన షెడ్యూల్ ఆస్తిని స్వాధీనం చేసుకోవడమైనది. ఈ ఆస్తితో ఎటువంటి లావాదేవీలు నెరపరాదని,ఈ ఆస్తితో ఏ ఒప్పందాలైనా ఈ కింద పేర్కొన్న మొత్తం బకాయి మరియు దానిపై వడ్డీ, వ్యయాలు మొదలైనవాటి కొరకు వాస్తు హౌసింగ్ ఫైనాన్స్ కార్పొరేషన్ లిమిటెడ్ బ్రాంచ్ చార్జికి లోబడి వుండునని ప్రత్యేకించి రుణగ్రహీత , హామీదారు మరియు సాధారణ ప్రజలను ఇందుమూలంగా హెచ్చరించడమైనది.

వ. సం.	రుణగ్రహీత, సహ-రుణగ్రహీత పేరు మరియు లోన్ ఎక్కౌంట్ నం.	డిమాండ్ నోటీసు తేదీ మొత్తం బకాయి	ఆస్తి యొక్క వివరాలు	స్వాధీనత రకం & తేదీ
1	మొఘల్ చాన్‌బాషా రమీజా మొఘల్, మొఘల్ మాబాషా HL0000000123813	20-జూన్-24 13- జూన్-24 నాటికి రూ.2100759	ఆంధ్రప్రదేశ్-524121, తిరుపతి జిల్లా, సూళ్లూరుపేట మున్సిపాలిటీ, సూళ్లూరుపేట, నాగరాజపురం ఏరియా, శ్రీనగర్ కాలనీ రోడ్డు, దగ్గరి డోర్ నం.13-540/1, పట్టా నం.72, పాత సర్వే నం.57-2, కొత్త సర్వే నం.57-2ఎ. శ్రీ సాయి నివాస్ రెసిడెన్షియల్ అపార్ట్‌మెంట్, మూడవ అంతస్తులో 1210 చదరపు అడుగుల విస్తీర్ణపు కొలత (ఉమ్మడి ప్రదేశం సహా) ఫ్లాట్ నం.302, హద్దులు: ఉత్తరం: ఉమ్మడి కారిడార్, దక్షిణం: ఓపెన్ టు స్కై, తూర్పు: మెట్లు, పడమర: ఓపెన్ టు స్కై.	లాంఛన స్వాధీనత స్వాధీనత తేదీ: 27-జనవరి-2025

తేదీ: 01.02.2025
ప్రదేశము: తిరుపతి

అధీకృత అధికారి
వాస్తు హౌసింగ్ ఫైనాన్స్ కార్పొరేషన్ లిమిటెడ్

ఇళ్ల పట్టాల కొరకు అర్జీలు సమర్పిద్దాం రండి

– సిపిఐ చిన్ని రాజు పిలుపు

విశాలాంధ్ర – తిరుపతి : తిరుపతి జిల్లా సత్తి వేడు నియోజక వర్గంలోని వరద య్యపాలెం మండల కేంద్రంలో నియోజ కవర్గస్థాయి భారత కమ్యూనిస్టు పార్టీ ప్రజాసంఘాల సమావేశం జరిగింది. ఈ సమావేశంలో భారత కమ్యూనిస్టు పార్టీ సిపిఐ నియోజకవర్గ కార్యదర్శి అంబాకం చిన్ని రాజ్ మాట్లాడుతూ ఇళ్ల స్థలాలు లేని నిరుపేదలకు ఇళ్ల స్థలాలు ఇవ్వాలని గతంలో జగనన్న కాలనీ పేరుతో ఇచ్చిన పట్టాలను నివాసయోగ్యమైన ప్రాంతంలో గ్రామీణ ప్రాంతాల్లో మూడు సెంట్లు పట్టణ ప్రాంతాలు రెండు సెంట్లు ప్రస్తుత ప్రభుత్వం ఇవ్వాలని డిమాండ్ చేస్తూ అందుకు కమ్యూనిస్టు పార్టీ కార్యకర్తలు నియోజకవర్గంలోని పది రోజులు పాటు గ్రామీణ ప్రాంతాల్లో పర్యటించి ఇల్లు కట్టుకొని పట్టా లేని వారిని. పట్టా ఉన్న ఇంటి స్థలాన్ని అధికారులు సుపని వారిని. పూర్తిగా ఇంటి స్థలమే లేని వారిని గుర్తించి అర్జీలు తయారు చేసి ఫిబ్రవరి 10 సోమవారం రోజున మండల కేంద్రంలోని తాహసిల్దార్లు ఆఫీసుల వద్ద ఇళ్ల స్థలా లకు అర్జీలు సమర్పణ పోరాట కార్యక్రమాన్ని జయప్రదం చేయాలని ఆయన పిలుపునిచ్చారు. ఇళ్ల స్థలాలు ఇవ్వడం పక్కా ఇల్లు కట్టించడం ప్రజలకు హక్కుగా ఉండాలని ప్రభుత్వాలు గుర్తించాలని ఆయన కోరారు. పై ఇంటి నివేశ స్థలాలు సమస్య మానవుని యొక్క పుట్టుక. మరణించుట అనే కాలచక్రం పై ఆధారపడి ఉంటుందని ప్రజా శ్రేయస్సు కోరే ప్రభుత్వాలైతే ముందు చూపుతో వ్యవహరించాలని చిన్ని రాజు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. భూమి మీద పుట్టిన ప్రతి మానవునికి విద్యా వైద్యం ఉపాధి తన కుటుంబం మంచి నివేశ స్థలములో జీవించే హక్కు ఉండాలని ఇది ప్రభుత్వాలు గుర్తించి చట్టాలు చేయాలని ఆయన కోరారు ఎక్కడో గ్రహాలలో చోటు సంపాదించాలని ప్రయత్నిస్తున్న మానవుడికి భూమి మీద కనీసం నివేశ స్థలం ఇవ్వలేని స్థితిలో ప్రభుత్వాలు ఉన్నాయని దీనిని ప్రజలు గుర్తించి పోరాడాల్సిన పరిస్థితి ఉందని అందుకే భారత కమ్యూనిస్టు పార్టీ సిపిఐ రాష్ట్రవ్యాప్తంగా ఇళ్లల స్థలాల ఉద్యమాన్ని ఒక యజ్ఞంలో చేస్తూ ఉందని ఇందులో ప్రజలందరూ పాల్గొని ఫిబ్రవరి 10వ తేదీ జరిగే మండల తాసిల్దార్ ఆఫీస్ వద్ద పోరాట కార్యక్రమాన్ని జయప్రదం చేయాలని ఆయన పిలుపునిచ్చారు ఈ కార్యక్రమంలో జిల్లా రైతు సంఘం నాయకులు సుధాకర్ రెడ్డి సిపిఐ జిల్లా సభ సభ్యులు దొడ్డి సిద్దులయ్య బుర్ర చంద్రశేఖర్ ఏఐటీయూసీ నాయకులు ముని చంద్ర నాగేంద్ర. సిపిఐ మండల కార్యదర్శి ఖాతారి తరుణ్ కుమార్ పి బాల గురునాథం తదితరులు పాల్గొన్నారు.

గ్రోమోర్ ఎరువులు దుకాణాన్ని ప్రారంభించిన జిల్లా వ్యవసాయ శాఖ జెడి

విశాలాంధ్ర– సత్యవేడు: సత్యవేడు పట్టణం అయ్యప్ప టౌన్షిప్ ఎదురుగా నూతనంగా ఏర్పాటు చేసిన గ్రోమోర్,ఎరువులు పురుగు మందుల దుకా ణాన్ని జిల్లా వ్యవసాయ శాఖ జెడి ప్రసాదరావు ప్రారంభించారు.శుక్రవారం గ్రోమోర్ మేనేజర్ అంకుజ్ ఆధ్వర్యంలో వ్యవసాయ శాఖ ఏడి సుబ్రహ్మణ్యంతో కలిసి ఆయన గ్రోమోర్ ఎరువుల దుకాణానికి రిబ్బన్ కట్ చేసి ప్రారంభోత్సవం చేశారు.ఈ సందర్భంగా వ్యవసాయ శాఖ జెడి ప్రసాదరావు మాట్లాడుతూ కోరమాండల్ ఇంటర్నే షనల్ లిమిటెడ్ యాజమాన్యం గ్రోమోర్ ఎరువుల దుకాణం ప్రారంభిం చడం శుభ సూచకమన్నారు.ఇకపై గ్రోమోర్ ఎరువులు కంపెనీ ధరలకే రైతులకు లభిస్తుందన్నారు. దీంతోపాటు వ్యవసాయ ఉపకరణాలు, విత్తనాలు,పురుగు మందులు కూడా గ్రోమోర్ సంస్థ అందుబాటులోకి తెచ్చింది అన్నారు.వీటిని రైతులు సద్వినియోగం చేసుకోవాలన్నారు. వేరుశనగ పంట సాగులో ఉన్న రైతులకు అవసరమైన జిప్సం మరో 10 రోజుల్లోపు అందుబాటులోకి తెస్తామన్నారు.అలాగే స్ప్రేయర్లు పట్టలు కూడా మార్చి నెల ఆఖరికి అంతా రైతులకు పంపిణీ చేస్తామన్నారు.గతంలో కంటే వ్యవసాయ సాగు విస్తీర్ణం పెరిగిందని ఆయన గుర్తు చేశారు. తదనంతరం గ్రోమోర్ సంస్థకు సంబంధించిన మెటా పురుగులు మందు బాటిల్సు ఆవిష్కరించారు.ఈ కార్యక్రమంలో స్థానిక వ్యవసాయ శాఖ ఏఇ మురళి, గ్రోమోర్ ఏరియా మార్కెటింగ్ అధికారి నాగభూషణ్ రెడ్డి,అకౌంటెంట్ ఇందుమతి పలువురు రైతులు పాల్గొన్నారు.

సబ్సిడీ రుణాలకు దరఖాస్తు చేసుకోండి

- ఎంపీడీవో సురేంద్రనాథ్

విశాలాంధ్ర–తొట్టంబేడు: కార్పొరేషన్లు ద్వారా ప్రభుత్వం ఇచ్చే సబ్సిడీ రుణాలకు అర్హులైన వారు దరఖాస్తు చేసుకోవాలని తొట్టంబేడు మండల పరిషత్ అభివృద్ధి అధికారి పి.సురేంద్రనాథ్ కోరారు. ఈ మేరకు ఆయన శుక్రవారం ఒక ప్రకటన విడుదల చేశారు. సబ్సిడీ రుణాల కోసం సంబంధిత సచివాలయాల్లో ఈ నెల 7వ తేదీలోగా దరఖాస్తు చేసుకోవలసి ఉంటుందన్నారు. వెనుకబడిన తరగ తులు (బీసీ), బ్రాహ్మణ, కమ్మ, కాపు, వైశ్య, బలిజ, తెలగ, ఈబీసీలు ఈ రుణాలకు దరఖాస్తు చేసుకోవడానికి అర్హులని సురేంద్రనాథ్ పేర్కొన్నారు. తొట్టంబేడు మండల పరిధిలో మొత్తం 34యూనిట్లు ఉన్నాయన్నారు. ఇందులో కెనరా బ్యాంకు (పెద్దకన్నలి)కి 10...తొట్టంబేడు సప్తగిరి గ్రామీణ బ్యాంకుకు 17... తొట్టంబేడు పరిధిలోని యూనియన్ బ్యాంకుకు 7 యూని ట్లు మంజూరైనట్లు ఆయన పేర్కొన్నారు. అర్హులైన వారు ఈ అవకాశం వినియోగించుకోవాలని ఎంపీడీవో సురేంద్రనాథ్ కోరారు.

10న జరిగే ధర్నాను జయప్రదం చేయండి

విశాలాంధ్ర–శ్రీకాళహస్తి: భారత కమ్యూనిస్టు పార్టీ రాష్ట్ర కమిటీ పిలుపు మేరకు నిరుపేదలకు ఇళ్ల స్థలాల కోసం ఈ నెల 10వ తేదీన తహసీల్దారు కార్యాలయాల వద్ద జరిగే ధర్నా జయప్రదం చేయాలని ఆ పార్టీ పట్టణ కార్యదర్శి రోడ్డ గోపి కోరారు. శ్రీకాళ హస్తి పట్టణంలోని సీపీఐ కార్యాలయంలో శుక్రవారం ఆ పార్టీ ముఖ్య నేతల సమావేశం జరిగింది. ఈ సందర్భంగా రోడ్డ గోపి మాట్లాడుతూ... సార్వత్రిక ఎన్నికల వేళ కూటమి నేతలు గ్రామీణ ప్రాంతాల్లో మూడు సెంట్లు, పట్టణ ప్రాంతాల్లో రెండు సెంట్లు వంతున పేదలకు ఇళ్ల స్థలాలు ఇస్తామని హామీ ఇచ్చారన్నారు. అయితే కూటమి ప్రభుత్వం ఏర్పడి ఏడు నెలలు అవుతున్నప్పటికీ ఇంత వరకు ఆ హామీ నెరవేర్చలేదన్నారు. ఈ నేపథ్యంలో కూట మి ప్రభుత్వంపై ఒత్తిడి తెచ్చేందుకు సీపీఐ ధర్నాకు పిలుపుని చ్చిందన్నారు. ఇళ్ల స్థలాలు అవసరం ఉన్న వారందరూ ఈ ధర్నాలో పాల్గొనాలని రోడ్డ గోపి కోరారు. ఈ సమావేశంలో సీపీఐ నియోజకవర్గ కార్యదర్శి జనమాల గురవయ్య, శ్రీకాళహస్తి మండల కార్యదర్శి మించల శివకుమార్, తొట్టంబేడు మండల కార్యదర్శి రుద్రపాక శ్రీనివాసులు, ఏఐటీయూసీ అధ్యక్షులు ఆర్కాట్ మురళి, చారులత తదితరులు పాల్గొన్నారు.

కడుపునొప్పి తాళలేక గిరిజన యువకుడు ఆత్మహత్య

విశాలాంధ్ర – చంద్రగిరి: చంద్రగిరి మండలం దిగువ కాశిపెంట్ల ఎస్టీ కాలనీకి చెందిన కొత్తకోట చంగయ్య కుమారుడు కె. బాలు 24 సం.లు ఇబ్బంది పడుతుండేవాడు. కడుపు నొప్పి తీవ్రం కావడంతో గురువారం ఓడిశాకు తిని ఇంట్లోకి పడుతూ లేస్తూ వచ్చి కుప్పకూలాడు. కంగారుగా కుటుంబ సభ్యులు నిలదీయగా నాకు కడుపు నొప్పి తీవ్రమైందని తట్టుకోలేక వడిశాకు తిన్నానని తెలపడంతో కుటుంబ సభ్యులు హుటాహుటిన చంద్రగిరి ప్రభు త్వ ఆసుపత్రికి తరలించారు. అక్కడ డాక్టర్ల సూచనల మేరకు చికిత్స నిమిత్తం 108 వాహనంలో తిరుపతి రుయా ఆసుపత్రికి తరలించారు. చికిత్స పొందుతూ బాలు గురువారం సాయంత్రం మృతి చెందాడు. కుటుంబ ప్రధాన సంపాదనాపరుడు మృతి చెందడంతో ఆ కుటుంబం వీధిన పడింది. ప్రభుత్వం ఆర్థిక సహాయం అందించి ఆదుకోవాల్సిన ఆవశ్యకత ఎంతైనా ఉంది. భార్య నందిని ఫిర్యాదు మేరకు పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

టిడిపి కార్యాలయం ప్రారంభించిన ఎమ్మెల్యే నాని

విశాలాంధ్ర – చంద్రగిరి: ప్రజలకు అందుబాటులో ఉంటూ ప్రజా సమస్యలు తీర్చడానికి శుక్రవారం చంద్రగిరి మండలం ఎన్టీఆర్ నగర్ లో చంద్రగిరి నియోజకవర్గ ఎమ్మెల్యే పులివర్తి నాని తెలుగుదేశం పార్టీ కార్యాలయాన్ని ఏర్పాటు చేశారు. ఈ మేరకు ఆయన కార్యాలయ ప్రారంభోత్సవానికి రాగా ఎమ్మెల్యే నానికి కూటమి నాయకులు పూర్ణకుంభంతో స్వాగతం పలికారు. పార్టీ కార్యాలయాన్ని ప్రారంభించి నాని ప్రజల నుంచి అర్జీలను స్వీకరించారు. తెలుగుదేశం పార్టీ నూతనకార్యాలయాన్ని రిబ్బన్ కట్ చేసి ప్రారంభించారు. పార్టీ కార్యాలయం ప్రారంభం అనంతరం ఎమ్మెల్యే మాట్లాడుతూ తొండవాడ పి.యం.ఎ.వై,ఎన్టీఆర్ నగర్ లోని ప్రజా సమస్యలపై ప్రభుత్వ కార్యాలయాల చుట్టూ తిరగాల్సిన అవసరం లేకుండా త్వరితగతిన తీర్చడానికి ఈ కార్యాలయం లోని సిబ్బంది పనిచేస్తున్నారని తెలిపారు. ఎన్టీఆర్ నగర్ లో ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలను పార్టీలకు అతీతంగా ప్రజలు వచ్చి అర్జీ రూపంలో తమ సమస్యను పార్టీ కార్యాలయంలో ఇస్తే ఆ సమస్యను సిబ్బంది నా దృష్టికి తీసుకువచ్చిన వెంటనే అర్జీలను సంబంధించిన శాఖ అధికారులకు పంపించి సమస్యను పరిష్కారం అయ్యేవిధంగా చర్యలు తీసుకుంటానని ఎమ్మెల్యే పులివర్తి నాని తెలిపారు. ఈ కార్యక్రమంలో పార్టీ మండల అధ్యక్షులు పల్లినేని సుబ్రమణ్యం నాయుడు, చిత్తూరు పార్లమెంటు ఉపాధ్యక్షులు గౌస్ బాషా, వీరంగారి రమేష్ రెడ్డి, మొక్కల కుమార్ రాజారెడ్డి, సక్కూరి ధనుంజయ రెడ్డి, మన్సూర్, రాజులు గారి వినోద్ రెడ్డి, తపసి మురళి రెడ్డి, మండల ట్రెజరర్ హరి, కూటమి ప్రభుత్వం నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

కుట్టు మిషన్లు , హాకీ కిట్లు పంపిణీ

విశాలాంధ్ర – గూడూరు : గూడూరు పట్టణంలోని డి.ఎస్.ఆర్ కమ్యూనిటీ హాల్ నందు శుక్రవారం రోటరీ వెస్ట్ క్లబ్ ఆధ్వర్యంలో నాగిరెడ్డి చారిటబుల్ ట్రస్ట్ డాక్టర్ శ్రీ లక్ష్మీ,పీఎం రావు, దంపతుల ఆర్థిక సహకారంతో కుట్టుమిషన్లు, హాకీ కిట్లు, హాకీ క్రీడాకారులకు ప్రతినెల అందించే పౌష్టికాహారం పంపిణీ కార్యక్రమం జరిగింది.ఈ సందర్భంగా క్లబ్ అధ్యక్షులు నాసిన నాగులు మాట్లాడుతూరోటరీ వెస్ట్ క్లబ్ ద్వారా గూడూరు పట్టణం, పరిసర ప్రాంతాల్లో అనేక సేవా కార్యక్రమాలు నిర్వహించడం జరుగుతుందని,నేటి కార్యక్రమానికి నాగిరెడ్డి చారిటబుల్ ట్రస్ట్ శ్రీ లక్ష్మి, పీఎం రావు,దంపతుల ఆర్థిక సహకారంతో నిర్వహించడం జరిగిందని, వారికి రోటరీ వెస్ట్ తరపున హృదయపూర్వక ధన్యవాదాలు తెలియజేస్తున్నట్లు పేర్కొన్నారు. అనంతరం వారి చేతుల మీదుగా కుట్టు మిషన్లు, హాకీ కిట్, క్రీడాకారులకు పౌష్టికాహారం అందజేశారు.ఈ కార్యక్రమంలో క్లబ్ కార్యదర్శి చోళవరం గిరిబాబు, టీడీపీ ముని గిరేష్, సీనియర్ రొటేరియన్ ఎల్లసిరి గోపాల్ రెడ్డి, సనత్ రెడ్డి,ధనుంజయ రెడ్డి, సుబ్ర హ్మణ్యం, పాదర్తి ప్రసాద్,బొమ్మిడి శ్రీనివాసులు, స్వర్ణ రాజశేఖర్,దిలీప్, లైన్స్ క్లబ్ సభ్యులుఆర్.వీరావు, సుబ్రహ్మణ్యం,గురునాథం శ్రీనివాసులు,తదితరులు పాల్గొన్నారు.

సాగు భూమికి పట్టాలు ఇవ్వాలి: సిపిఐ

విశాలాంధ్ర–బుచ్చినాయుడు కండ్రిగ: మండలంలోని వేదాల శ్రీనివాసపురం గ్రామం రైతులు సాగు చేస్తున్న పొలాలకు పట్టాదారు పాస్ పుస్తకం ఇవ్వాలని సిపిఐ నాయకుడు కత్తి ధర్మయ్య డిమాండ్ చేశారు. మండలంలోని వి.ఎస్.పురం గ్రామంలో శుక్రవారం సిపిఐ ఆధ్వర్యంలో రెవెన్యూ అధికారులు క్షేత్రస్థాయిలో సాగు చేస్తున్న భూములను పరిశీలించారు. ఇందులో భాగంగా సిపిఐ నాయకుడు ధర్మయ్య మాట్లాడుతూ వివెస్ పురం గ్రామంలో సర్వే నెంబర్ 340 లోని లెక్క దాఖలాలు సుమారు 36–60 సెంట్లు భూమి లో 25 ఎకరాలు భూమిని 70 మంది కుటుం బాలు సాగుచేస్తుకుంటున్నారు, సాగు చేసుకుంటున్న భూమిని గ్రామం మొత్తం భూ పంపిణీ చేసి పట్టాలివ్వాలని కోరారు. అందులో భాగంగా ఆర్ఐ మించల నల్లయ్య మాట్లాడుతూ గ్రామస్తులు సాగు చేస్తున్న భూమిని క్షేత్రస్థాయిలో పరిశీలించాం సాగులో ఉన్న భూములు కి పట్టాలు ఇవ్వడానికి జిల్లా అధికారులకి నివేదికలు అందిన తర్వాత ఏ నిర్ణయం తీసుకోవడానికి జిల్లా అధికారులు చేతుల్లో ఉన్నదన్నారు. వీరి వెంట మండల సర్వే రాజ్ కుమార్, వీఆర్వో లు ఈశ్వరయ్య, భాస్కర్ రెడ్డి, వీరితోపాటు కృష్ణయ్య, వెంకటకృష్ణయ్య లు గ్రామస్తులు పాల్గొన్నారు.

డ్రైవింగ్‌లో ఎమోషన్ వద్దు.. జాగ్రత్త అవసరం

రోడ్డు భద్రత అవగాహనలో ఎస్సై రామస్వామి

విశాలాంధ్ర-సత్యవేడు: వాహనాలు నడిపేటప్పుడు ఎమోషన్ వీడి జాగ్రత్తగా డ్రైవింగ్ చేయాలని సత్యవేడు ఎస్సై రామస్వామి సూచిం చారు. జిల్లా ఎస్పీ హర్షవర్ధన్ రాజు ఆదేశాల మేరకు రోడ్డు భద్రతా వారోత్సవాలు కొనసాగుతోంది. ఇందులో భాగంగానే శుక్రవారం మండల పరిధిలోని వెంకటరాజుల కండ్రిక వద్ద రోడ్డు భద్రత, నియమాలపై వాహనదారులకు అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎస్ఐ రామస్వామి మాట్లాడు తూ వాహనదారులు ప్రతి ఒక్కరూ ట్రాఫిక్ నియమాలను పాటించాలన్నారు. పైగా రహదారి నియమాలు కేవలం సూచనలే కాదు లైఫ్‌సేవర్స్ అన్నారు.సురక్షిత డ్రైవింగ్ వల్ల ప్రాణాలు గాలిలో కలిసిపోకుండా కాపాడుకోవచ్చును అన్నారు.మద్యం సేవించి వాహనాలు నడపడం రోడ్డు ప్రమాదాలను ఆహ్వానించడ మేనన్నారు. అలాగే ద్విచక్ర వాహనదారులు తప్పనిసరిగా హెల్మెట్లు ధరించాలి అన్నారు. స్పీడ్ డెమోన్‌గా ఉండకండి, సేఫ్టీ గార్డియన్‌గా ఉండాలని వాహనదారులకు సూచించారు. అంతకు మునుపు హెల్మెట్ లేకుండా వాహనాలు నడిపిన వాహనదారు లకు పోలీస్ అధికారులు జరిమానా విధించారు. ఈ కార్యక్రమం లో పోలీసులు సురేష్, శ్రీధర్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

కాంగ్రెస్ లో చేరికలు

విశాలాంధ్ర-శ్రీకాళహస్తి: నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జ్ తలపా దామోదరం రెడ్డి ఆధ్వర్యంలో శ్రీకాళహస్తి పట్టణం మైనారిటీ నాయకులు షేక్ ఉమ్మర్ ఫరూక్, షేక్ అన్సర్, షేక్ కరీముల్లా, తొట్టంబేడు మండలం నాయకులు పోలి గురునాథం, షేక్ జుమ్లేష్ తదితరులు కాంగ్రెస్ పార్టీలో చేరారు. ఈ సందర్భంగా తలపా దామోదరం రెడ్డి మాట్లాడుతూ భారతదేశం అభివృద్ధి జరగాలన్నా ఆంధ్ర రాష్ట్రానికి ప్రత్యేక హోదా రావాలన్నా కాంగ్రెస్ పార్టీ రావడం ఎంతో ముఖ్యమని, అదే విధంగా పేద ప్రజల జీవన స్థితిగతులు మారాలన్నా అది కాంగ్రెస్ పార్టీతోనే సాధ్యమని, రాబోవు రోజుల్లో కాంగ్రెస్ పార్టీ విజయం తథ్యమని తెలిపారు. పార్టీలో చేరిన వారు మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ కి బలం చేకూర్చడానికి తమ వంతు కష్టపడతామని, కాంగ్రెస్ పార్టీని ప్రజల్లోకి విస్తృతంగా తీసుకువెళ్తామని, కాంగ్రెస్ పార్టీకి పునర్ వైభవం తీసుకువచ్చే వరకు ప్రతి ఒక్కరం సైనికుల పనిచేస్తామన్నారు. ఈ కార్యక్రమంలో తిరుపతి జిల్లా మైనార్టీ సెల్ ప్రధాన కార్యదర్శి షేక్ కరీముల్లా, ఆంటోనీ, చందు, నాగరాజు తదితరులు పాల్గొన్నారు.

ఎల్‌హెచ్ఎంఎస్ యాప్‌పై అవగాహన

విశాలాంధ్ర-తొట్టంబేడు: తొట్టంబేడు పోలీస్ స్టేషన్‌లో శుక్రవారం లాక్డ్ హౌస్ మోనిటరింగ్ సిస్టమ్ (ఎల్ హెచ్ ఎంఎస్) యాప్ పై సీఐ తిమ్మయ్య ఆధ్వర్యంలో పోలీసులకు అవగాహన కల్పించారు. ఎల్ హెచ్ ఎంఎస్ యాప్ డౌన్ లోడ్ చేసుకోవడం వలన కలిగే ఉపయోగాలను ప్రజలకు వివరించాలని సీఐ తిమ్మయ్య కోరారు. ఈ యాప్ ఉంటే ఊళ్లకు వెళ్లినపుడు దొంగతనాలు జరగకుండా చూడవచ్చన్నారు. ప్రజలు కూడా ఇందుకు సహకరించాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో తొట్టంబేడు ఎస్ఐ ఈశ్వరయ్య తదితరులు పాల్గొన్నారు.

విద్యతోనే ఉజ్వల భవిష్యత్తు

- వసతి గృహాలకు మహర్దశే లక్ష్యం
- అభివృద్ధే కూటమి ప్రభుత్వ అజెండా
- శ్రీకాళహస్తి ఎమ్మెల్యే బొజ్జల వెంకట సుధీర్ రెడ్డి

విశాలాంధ్ర-శ్రీకాళహస్తి: విద్యతో ఉజ్వల భవిష్యత్తు సాధ్యమని శ్రీకాళహస్తి ఎమ్మెల్యే బొజ్జల వెంకట సుధీర్ రెడ్డి అన్నారు. పట్టణంలోని సంస్కృత పాఠశాలకు అనుకుని నూతనంగా ఏర్పాటు చేసిన ప్రభుత్వ బాలుర వసతి గృహాన్ని శుక్రవారం ప్రారంభించి ఆయన మాట్లాడారు. పాపానాయుడుపేట లో దుస్థితిలో ఉన్న ఈ వసతి గృహాన్ని శ్రీకాళహస్తికి మార్పు చేసి అన్ని వసతులు కల్పించి ప్రస్తుతం అరంభించినట్లు చెప్పారు. ఇది వరకు పాపానాయుడుపేటలోని ఆ హాస్టల్‌ను సందర్శించినప్పుడు శిధిలమై దీనస్థితిలో చూసి చలించిపోయినట్లు తెలిపారు. వర్షం వస్తే తడుస్తూ ఆ భవనంఈ ఎప్పుడు ప్రమాదానికి గురవుతుందోననే ఆందోళనలో విద్యార్థులు బిక్కుబిక్కుమంటూ గడపడం బాధ కలిగించిందన్నారు. దీంతో ఆ వసతి గృహాన్ని శ్రీకాళహస్తి పట్టణానికి తరలించి అన్ని వసతులతో ఏర్పాటు చేసినట్లు వివరించారు. ఇదే స్థితిలో మన పిల్లలుంటే ఏంటి పరిస్థితి అని చేసిన ఆలోచనతో వచ్చిన అభివృద్ధే ఇది అని పేర్కొన్నారు. ఇలా శ్రీకాళహస్తి పట్టణంలోని మహిళల హాస్టల్ ను కూడా అన్ని వసతులతో అభివృద్ధి పరచి జిల్లా కలెక్టర్ చేతుల మీదుగా ప్రారంభించిన విషయాన్ని గుర్తు చేశారు. ఇంకా మూడు వసతి గృహాలు ఉన్నాయని వాటిని కూడా ఇదే రకంగా అభివృద్ధి పరుస్తామని స్పష్టం చేశారు. శ్రీకాళహస్తి నియోజకవర్గంలోని ప్రతి హాస్టల్ లో విద్యార్థులకు అవసరమైన అన్ని వసతులు కల్పించి వారు ప్రశాంత వాతావరణంలో విద్యను అభ్యసించేలా చేయడమే లక్ష్యమన్నారు. దుస్థితిలో కొట్టుమిట్టాడే చోట విద్యార్థులు చదువులు కూడా సరిగా కొనసాగవన్నారు. తమ పిల్లలు మంచి చదువులతో ఉన్నత స్థితిలో చూడాలనే ఆశతో తల్లిదండ్రులు ప్రభుత్వ హాస్టళ్లలో చేర్పిస్తున్నారని తెలిపారు. ఆ తల్లిదండ్రుల ఆశలు అవిరి కాకుండా చూడాలనే ఆలోచనతో పిల్లల భవిష్యత్తును దృష్టిలో ఉంచుకుని ప్రశాంత వాతావరణంలో చదువుకోవాలనే దిశగా ఈ అభివృద్ధి పనులు కొనసాగిస్తూ మహర్దశ తీసుకురావడమే లక్ష్యంగా పనిచేస్తున్నట్లు చెప్పారు. రాష్ట్రంలోనే వసతి గృహాల అభివృద్ధిలో శ్రీకాళహస్తి ప్రథమ స్థానంలో నిలుస్తుందన్నారు. అభివృద్ధే అజెండాగా కూటమి ప్రభుత్వ పాలన సాగుతోందన్నారు. ఆర్డీవో భానుప్రకాష్ రెడ్డి మాట్లాడుతూ ప్రభుత్వ వసతి గృహాలను అన్ని హంగులతో అభివృద్ధిపై దృష్టి సారించి ఇప్పటికే నాలుగు వసతి గృహాల రూపురేఖలను మార్చిన ఎమ్మెల్యే విద్యార్థుల ఆశాజ్యోతిగా పేర్కొన్నారు. అనంతరం హాస్టల్ విద్యార్థులకు దుప్పట్లు, పుస్తకాలు, పెన్నులను పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో బీసీ సంక్షేమ శాఖ తిరుపతి జిల్లా అధికారి చంద్రశేఖర్, ఎంఈఓ బాలయ్య, బిజెపి సీనియర్ నాయకురాలు కండ్రిగ ఉమా, టిడిపి నాయకులు కన్నలి ప్రతాప్ రెడ్డి, మాజీ కౌన్సిలర్లు నాగమల్లి దుర్గాప్రసాద్, సుప్రజ, విక్రమ్ కాలేజ్ రామకృష్ణ, కిట్టు, వినయ్, ఖాదర్, ప్రవీణ్, హాస్టల్ వార్డెన్, తదితరులు పాల్గొన్నారు.

రోడ్డు నిర్మాణానికి భూమి పూజ

విశాలాంధ్ర-పుంగనూరు: మండలంలోని నేతి గుంటపల్లి పంచాయతీ పరిధిలో ఉన్న అరంట్లపల్లి రోడ్డు గుంతలమయం కావడంతో స్థానిక నాయకులు కోలాట రమణ గుర్రప్ప పులి వెంకటరమణ నియోజకవర్గ టిడిపి ఇన్చార్జ్ చల్ల రామచంద్రారెడ్డి దృష్టికి తీసుకుని వెళ్లడంతో ఆయన ఈ రోడ్డు మరమ్మతులు చేపట్టడానికి ఆర్ అండ్ బి అధికారులతో మాట్లాడి 30 లక్షల రూపాయలు నిధులు మంజూరు చేయించడం జరిగింది. అందులో భాగంగా శుక్రవారం రోజున మండల టిడిపి అధ్యక్షులు మాధవరెడ్డి భూమి పూజ చేసి రోడ్డు పనులు ప్రారంభించారు ఈ రోడ్డు ఈడిగపల్లి నుండి అరంట్ల పల్లి వరకు సుమారు మూడు కిలోమీటర్లు వేయడం జరుగుతుందని తెలియజేశారు ఈ సందర్భంగా మాధవరెడ్డి మాట్లాడుతూ ప్రజల రాకపోకలకు ఇబ్బంది కలగకుండా ఉండడం కోసం రోడ్డు వేయుటకు భూమి పూజ చేశామన్నారు గత ప్రభుత్వంలో గ్రామాల్లో రోడ్లు వేయకపోవడం వల్ల అన్ని రోడ్లు గుంతలమయం కావడం ప్రజలు రాకపోకలకు ఇబ్బందిగా ఉండేది అన్నారు కానీ కూటమి ప్రభుత్వం వచ్చినప్పటి నుంచి రాష్ట్రవ్యాప్తంగా ప్రతి గ్రామంలో అవసరమున్న చోటల్లా రోడ్లు వేయడం జరుగుతున్నదన్నారు ఎన్నో ఏళ్లుగా పెండింగ్ ఉన్న ఈ రోడ్డు పనులు ప్రారంభం కావడంతో పంచాయతీలోని ప్రజలు హర్షం వ్యక్తం చేశారు ఈ కార్యక్రమంలో శ్రీనివాసులు సతీష్ కృష్ణమూర్తి నాయుడు విజయ్ కుమార్ హరి శంకర రామాంజులు కిరణ్ వసంతరావు రాణి బాబు నరేష్ వెంకటరమణ నరసింహులు తదితరులు పాల్గొన్నారు.

వివో మోహన కుమారికి ప్రశంస

విశాలాంధ్ర-బుచ్చినాయుడు కండ్రిగ: పొదుపు సంఘాలలో పొదుపు మహిళలను ఉత్తేజపరుస్తూ సకాలంలో రుణాలు కట్టించడంలో కీలక పాత్ర పోషించిన వివో బి.మోహన కుమారి కి జిల్లా స్త్రీనిధి వారు ఉత్తమ ప్రతిభ ప్రశంసా పత్రాన్ని శుక్రవారం అందించారు. వెలుగు సమైక్య జిల్లా ప్రాజెక్టు డైరెక్టర్ చేతుల మీదుగా బహుమతి ప్రధానం చేయడం జరిగింది. మండలంలో క్రాంతి మాక్స్ 'వివ'కు చెందిన ఆమెను ప్రాజెక్ట్ డైరెక్టర్ వారు బహుమతి ప్రధానం చేశారు. ఈ కార్యక్రమంలో తిరుపతి జిల్లా ఎల్‌డిఎం, ఏజిఎం, డి.పి.ఎం.యు, మేనేజర్లు పాల్గొన్నారు.

జనసేన బహిరంగ సభను విజయవంతం చేయండి

విశాలాంధ్ర-పుంగనూరు: మండలంలోని చదల గ్రామంలో ఉన్న జనసేన పార్టీ కార్యాలయంలో నియోజకవర్గ జనసేన నాయకులు ఎన్ వేణు గోపాల్ రెడ్డి పార్టీ నాయ కులు కార్యకర్తలతో కలిసి శుక్రవారం మీడియా సమావేశం నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జనంలోకి జనసేన పార్టీ అనే నినాదంతో సోమల పట్టణంలోని జెడ్పిహైస్కూల్ గ్రౌండ్ నందు ఫిబ్రవరి రెండు ఆదివారం భారీ బహిరంగ సభ నిర్వహించడం జరుగుతుందన్నారు. ఈ సభకు జనసేన పార్టీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కొణిదల నాగేంద్రబాబు రాష్ట్ర టిడుకో చైర్మన్ అజయ్ కుమార్ తిరుపతి శాసనసభ్యులు ఆరని శ్రీనివాసులు చిత్తూరు ఉమ్మడి జిల్లాల అధ్యక్షులు పసుపులేటి హరిప్రసాద్ రావడం జరుగుతుందన్నారు. వారందరూ కలిసి తిరుపతి నుండి చిత్తూరు పలమనేరు పుంగనూరు మీదుగా భారీ కాన్వాయ్ తో సోమలకు రావడం జరుగుతుందని ఆయన తెలిపారు. బహిరంగ సభ నందు పార్టీ బలోపేతం కోసం నాయకులకు కార్యకర్తలకు దిశ నిర్దేశం చేయడం జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో జనసేన నాయకులు శివకుమార్ విరుపాక్షి నరేందర్ రెడ్డి నారాయణరెడ్డి పగడాల రమణ చిన్నా రాయల్ నరేష్ రాయల్ హరినాయక్ తదితరులు పాల్గొన్నారు.

ఫీజు పోరును విజయవంతం చేద్దాం

సమన్వయకర్త నూక తోట రాజేష్

విశాలాంధ్ర-బుచ్చినాయుడు కండ్రిగ: ఫీజు రీయింబర్స్ మెంట్ పథకం అమలు చేయడంలో ప్రభుత్వం విఫల మైందని ఆరోపిస్తూ ఫిబ్రవరి 5న రాష్ట్రవ్యాప్తంగా చేపట్టనున్న ఫీజు పోరు విజయవంతం చేయాలని వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ సత్యవేడు నియోజకవర్గ సమన్వయకర్త నూక తోట రాజేష్ డిమాండ్ మండలంలో నెలవాయి గ్రామం వద్ద వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ సోషల్ మీడియా జిల్లా అధ్యక్షుడు వేలూరు రాకేష్ ఆధ్వర్యంలో శుక్రవారం ఫీజు పోరు గోడ పత్రికలను విడుదల చేశారు. ఈ సందర్భంగా నూక తోట రాజేష్ మాట్లాడుతూ ప్రభుత్వం నిధులు విడుదల చేయకపోవడం వల్లే విద్యార్థులు, తల్లిదండ్రులు ఆర్థికంగా చితికిపోయారని విమర్శించారు. రాష్ట్ర ముఖ్యమంత్రి ఎన్.చంద్రబాబు నాయుడు ఎన్నికల సమయంలో ఫీజు రీయింబర్స్‌మెంట్ వాగ్దానాన్ని ఎంతో ఆర్భాటంగా వేదికలపై ఆర్భాటాలు చేశారు. అమలు చేయడంలో చితికలపడ్డారు. విమర్శించారు. ఫీజు పోరు (ఫీజు రీయింబర్స్‌మెంట్), పెండింగ్‌లో ఉన్న నిధులను విడుదల చేసేందుకు ప్రభుత్వంపై ఒత్తిడి పెంచేందుకు ఫీజు పోరు కార్యక్రమం చేపడుతున్నామన్నారు. నిధులు పెండింగ్‌లో ఉంచడంతో విద్యార్థులు సర్టిఫికెట్ల కోసం ఇబ్బందులు పడుతున్నారన్నారు. సమస్యలను పరిష్కరించకుంటే ఆందోళనలు ఉధృతం చేస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ నాయకులు మణి నాయుడు, జిల్లా క్రియాశీలక సదురు గోపాల్ రెడ్డి, రవి రెడ్డి, మాజీ సర్పంచ్ జి.గురవయ్య, సర్పంచ్ వెట్టి ప్రసాద్, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

సమస్యల పరిష్కారం కోసమే రీసర్వే: ఆర్డీవో కిరణ్మయి

విశాలాంధ్ర-సత్యవేడు: రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపడుతున్న భూముల రీసర్వే తో ఎన్నో ఏళ్ళుగా పరిష్కారానికి నోచుకోని భూసమస్యలు పరిష్కారమవుతాయని సూళ్లూరుపేట ఆర్డీవో కిరణ్మయి తెలిపారు. మండలం లోని కాదిరివేడు పంచాయతీలో ఆర్డీవో కిరణ్మయి ఆధ్వర్యంలో శుక్రవారం రీసర్వే పనులను లాంఛనంగా ప్రారంభించారు. ఈ సందర్భంగా రైతులతో నిర్వహించిన గ్రామసభలో ఆర్డీవో కిరణ్మయి మాట్లాడుతూ రీసర్వేకు రైతులు సహకరించాలని ఆమె కోరారు. పంచాయతీలో 828 ఎకరాల భూములు ఉన్నట్లు పేర్కొన్నారు. ఇందులో ప్రభుత్వ భూములు 325 ఎకరాలు ఉందన్నారు. కాగా నాలుగు బృందాలు రీసర్వేలో పాల్గొని సర్వే నిర్వహిస్తున్నాయి. మొదట గ్రామ సరిహద్దును గుర్తించి హద్దులు నిర్ణయించారు. అనంతరం ప్రభుత్వ భూముల రీసర్వే ప్రక్రియ ప్రారంభమైంది.ఇది పూర్తికాగానే పట్టా భూముల రీసర్వే ఫిబ్రవరి 4వ తేదీ ప్రారంభం కానున్నాయి. ఇందుకు సంబంధించిన రైతులకు ముందస్తు నోటీసులు అందజేస్తారు. విస్తీర్ణం గుర్తించడంలో సమస్యలు తలెత్తకుండా సర్వే నెంబరు, సబ్ డివిజన్ అనుసరించి సర్వే నిర్వహించనున్నారు. ప్రతీ సబ్ డివిజన్కు క్యూఆర్ కోడ్ను కేటాయించనున్నారు. ఈ కార్యక్రమంలో డీఐఎస్ ప్రసాద్, ఆర్ఎస్ డిటి త్యాగరాజు, మండల సర్వేయర్ చంద్రశేఖర్, వీఆర్వోలు మోహన్రాజ్, నాగార్జున, రాఘవేంద్ర, విక్రాంత్, సచివాలయ సర్వేయర్ గిరి, రైతులు తదితరులు పాల్గొన్నారు.

జీవమున్న భగవంతుడే ఉపాధ్యాయుడు: ఎంఈఓలు

విశాలాంధ్ర-కార్వేటినగరం: జీవం ఉన్న నిలువెత్తు భగవంతుడే ఉపాధ్యాయుడని కార్వేటినగరం మండల ఎంఈఓలు విజయ్ కుమార్, మనోజ్ కుమారులు అన్నారు. శుక్రవారం స్థానిక ఆర్కె విబి పేట జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో దేవయ్య, షఫీ ఉపాధ్యాయుల పదవీ విరమణ కార్యక్రమం హెచ్ఎం అరుణకుమారి అధ్యక్షతన ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఎంఈఓ లు మాట్లాడుతూ ప్రతి విద్యార్థి ఎప్పుడో సంవత్సరంలో ఒకటి రెండు సినిమాలలో కనపడే నాయకులు కాకుండా రోజు మీకోసం మీ ఉన్నతి కోసం కృషి చేసే ఉపాధ్యాయులను తల్లిదండ్రులను నిజమైన హీరోలుగా రోల్ మోడల్ గా ఆదర్శంగా తీసుకోవాలన్నారు. ఎంఈవోలు విజయ్ కుమార్, మనోజ్ కుమార్, పాఠశాల హెచ్ఎం లు, అరుణకుమారి, కేశవులు పదవి విరమణ పొందిన సోషల్ ఉపాధ్యాయులు దేవయ్య, హిందీ ఉపాధ్యాయులు షఫీ చేసిన విద్యాసేవలను కొనియాడారు. పాఠశాల ఉపాధ్యాయులు, విద్యార్థులు, పాఠశాల కమిటీ వైస్ చైర్మన్ సుజాత, కమిటీ సభ్యులు సన్మాన గ్రహీతలకు ఘనంగా సాలువల కప్పి సత్కరించారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు, వెంకటేష్, గుర్రప్పు సులోచన, నల్లం శ్రీధర్, సిఆర్పీలు మీనా కుమారి కార్తికేయన్, ఎంఆర్సి రేఖ, విద్యార్థులు పాల్గొన్నారు.

డిగ్రీ కళాశాల కరపత్రం విడుదల

విశాలాంధ్ర-పుత్తూరు: ప్రభుత్వ డిగ్రీ కళాశాల పుత్తూరుకు నాలుగు దశాబ్దాల చరిత్ర ఉందని, దాన్ని మరింతగా అభివృద్ధి చేయాలని నగరి ఎమ్మెల్యే గాలి భాను ప్రకాష్ అన్నారు. శుక్రవారం తన్నివాసంలో పుత్తూరు ప్రభుత్వ డిగ్రీ కళాశాల అడ్మిషన్లకు సంబంధించిన కరపత్రాలను గోడపత్రికలను ఎమ్మెల్యే గాలి భాను ప్రకాష్ ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ పేద బడుగు బలహీన వర్గాల పిల్లల అభివృద్ధిని దృష్టిలో ఉంచుకొని అధ్యాపకులు కృషి చేయాలని కోరారు. డాక్టర్ బి చంద్రమౌళి మాట్లాడుతూ కళాశాలలో ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో అవసరమైన భవన సౌకర్యాలు, ల్యాబ్ లు ఉన్నాయని అలాగే పిహెచ్డి అర్హతలు కలిగినటువంటి అధ్యాపకులు ఉన్నారని అన్నారు. ఇంటర్మీడియట్ చదువుతున్న డిస్కౌండీ విద్యార్థులు ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో చేరాలని అన్నారు ఈ కార్యక్రమంలో టి.నరసింహులు, డాక్టర్ పి.సుజన, డాక్టర్ మన్యం నరసింహులు, డాక్టర్ ఎం.శ్రీనివాసులు తదితర అధ్యాపకులు తదితరులు పాల్గొన్నారు.

రాజకీయంగా ఎదుర్కోలేకనే పెద్దిరెడ్డిపై ఆరోపణలు

విశాలాంధ్ర-చిత్తూరు: మాజీ మంత్రి వైసిపి నేత పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డిని రాజకీయంగా ఎదుర్కోలేకనే టిడిపి నేతలు ఆరోపణలు చేస్తున్నారని చిత్తూరు వైసిపి నేత విజయానంద రెడ్డి ఆరోపించారు. జిల్లాలోని టీడీపీ ఎమ్మెల్యేలు పథకం ప్రకారం నిరాధార ఆరోపణలు చేస్తున్నారని అన్నారు. టిడిపి 8 నెలల వైఫల్య పాలనను కప్పిపుచ్చడానికే డైవర్షన్ పాలిటిక్స్కు తెరలేపుతున్నారని ఆయన విమర్శించారు. పెద్దిరెడ్డి పై అటవీ భూముల కబ్జా కూడా అదే కోవకు చెందిందే నని దీనిపై న్యాయ పోరాటం చేస్తామని ఇప్పటికే పెద్దిరెడ్డి తెల్చి చెప్పారని తెలిపారు.

వీధి వ్యాపారులకు గుర్తింపు కార్డులు మంజూరు చేయాలి

జిల్లా ప్రధాన కార్యదర్శి సిహెచ్ శివకుమార్ డిమాండ్

విశాలాంధ్ర-పుత్తూరు: పుత్తూరులోని పట్టణం నందు వీధి వ్యాపారుల సమగ్ర సర్వే నిర్వహించి, గుర్తించిన వ్యాపారులకు గుర్తింపు కార్డులు మంజూరు చేయాలని, పుత్తూరు పురపాలక సంఘం దినసరి కూరగాయల మార్కెట్ పేరుతో వీధి వ్యాపారుల నుండి రోజు వారి వసూలు చేస్తున్న అక్రమ గేట్ వసూళ్లను నిలుపుదల చేయాలని వీధి వ్యాపారుల సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి సిహెచ్ శివకుమార్ డిమాండ్ చేశారు. శుక్రవారం మధ్యాహ్నం 12 గంటలకు స్థానిక అంబేద్కర్ భవనం నందు వీధి వ్యాపారుల సంఘం నజీర్ అధ్యక్షతన జరిగింది. ఈ సమావేశానికి ముఖ్య అతిథులుగా వీధి వ్యాపారుల సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి సిహెచ్ శివకుమార్ ఏఐటీయూసీ పుత్తూరు పట్టణ కార్యదర్శి గోపి సిపిఐ పార్టీ పుత్తూరు పట్టణ కార్యదర్శి మహేష్ అనంతరం ఆయన మాట్లాడుతూ పుత్తూరు పట్టణం నందు గతంలో 2800 మంది వ్యాపారులను గుర్తించడటం జరిగిందని, కొంత మంది దగ్గర గుర్తింపు కార్డుల పేరుతో డబ్బులు కట్టించుకోవడం కూడా జరిగిందని వారందరికీ గుర్తింపు కార్డులు మంజూరు చేయకపోవడం బాధాకరమన్నారు. భారత అత్యున్నత న్యాయస్థానం వీధి వ్యాపారులకు కనీస సౌకర్యాలు ఏర్పాటు చేయమని ఆజ్ఞాపించడం జరిగిందని, అదేవిధంగా వీధి వ్యాపారుల చట్టం 2014 ఉన్నప్పటికీ ఈ చట్టాన్ని అమలు చేయడంలో అధికారులు పూర్తిగా విఫలమయ్యారని అన్నారు. ఇప్పటికైనా వీధి వ్యాపార సమగ్ర సర్వే పుత్తూరు పట్టణమునందు నిర్వహించి నిజమైన వీధి వ్యాపారులకి గుర్తింపు కార్డులు మంజూరు చేయాలని, అక్రమంగా వ్యాపారుల నుండి ఒక్కొక్క వ్యాపారి నుండి 50 రూపాయల వరకు వసూలు చేస్తున్న దందాను ఆపాలని కోరారు. లేనిపక్షంలో వ్యాపారులందరినీ కలుపుకొని రానున్న రోజుల్లో పోరాటానికి సున్నద్ధమవుతామని హెచ్చరిక చేశారు. ఈ కార్యక్రమంలో నాయకులు పుత్తూరు పట్టణ అధ్యక్షులు నజీర్, కార్యదర్శి నవీన్, నాయకులు రాము, అంకయ్య, విజయ్, మస్తాన్, రాజ్యలక్ష్మి, అజిత్ కుమార్, చిరంజీవి, కృష్ణారెడ్డి నాయకులు పాల్గొన్నారు.

వాసవి కన్యకా పరమేశ్వరి అమ్మవారి ఆత్మార్పణ దినోత్సవాన్ని

అధికారకంగా ప్రకటించడం సంతోషం

విశాలాంధ్ర-గూడూరు: వాసవి కన్యకాపరమేశ్వరి అమ్మవారి ఆత్మార్పణ దినోత్సవాన్ని రాష్ట్ర ప్రభుత్వం అధికారికంగా నిర్వహించాలని నిర్ణయాన్ని సంతోషిస్తూ గూడూరు పట్టణంలోని గాంధీ బొమ్మ సెంటర్ వద్ద ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు దేవాదాయ శాఖ మంత్రి ఆనం రామనారాయణరెడ్డి, ఎమ్మెల్యే పాశిం సునీల్ కుమార్ చిత్రపటాలకు ఆర్యవైశ్యులు పాలాభిషేకం నిర్వహించారు. ఆర్య వైశ్యులు సుధాకర్ మాట్లాడుతూ ఆర్యవైశ్యుల ఇలవేల్పు వాసవి కన్యకా పరమేశ్వరి అమ్మవారి ఆత్మార్పణ దినోత్సవాన్ని అధికారికంగా చేయాలని ప్రభుత్వం నిర్ణయించినందుకు కృతజ్ఞతలుగా ఫలాభిషేకం నిర్వహిస్తున్నామని తెలిపారు. ఆర్యవైశ్యులందరి తరఫున కృతజ్ఞతలు తెలియజేస్తున్నామని వెల్లడించారు. ఈ కార్యక్రమంలో కోట రామారావు, సురేష్ పాదార్తి ప్రసాద్, బొంతల వెంకటేశ్వర్లు, సుబ్బారావు,శ్రీధర్, వాసవి మహిళా సమాజం సభ్యులు పాల్గొన్నారు.

పదో తరగతి విద్యార్థులకు స్టడీ మెటీరియల్ వితరణ

విశాలాంధ్ర-తొట్టంబేడు: తొట్టంబేడు మండలం గుండేలిగుంట జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో 10వ తరగతి చదువుతున్న విద్యార్థులకు గురుమిత్ర ఫౌండేషన్ వారు శుక్రవారం స్టడీ మెటీరియల్ వితరణ చేశారు. ఈ సందర్భంగా గురుమిత్ర ఫౌండేషన్ అధ్యక్షులు, సాంఘికశాస్త్ర ఉపాధ్యాయులు బి.చెంచయ్య మాట్లాడుతూ విద్యార్థులు కష్టపడి చదివి మంచి మార్కులు సాధించాలన్నారు. ఇక పాఠశాల ప్రధానోపాధ్యాయులు ముని తిరుమలయ్య మాట్లాడుతూ... గురు మిత్ర ఫౌండేషన్ వ్యవస్థాపకులు చెంచయ్య పదవ తరగతి పిల్లలకు ఉచితంగా స్టడీ మెటీరియల్ అందించడం అభినందనీయమన్నారు. యూటీఎఫ్ అందించిన పదవ తరగతి మెటీరియల్ విద్యార్థులకు చాలా చక్కగా ఉపయోగపడుతుందన్నారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు మస్తాన్ రావు, రమాదేవి, భాస్కరయ్య, శ్రీకర్, మునీశ్వర్ రెడ్డి, జయసింహా, విద్యార్థులు పాల్గొన్నారు. కాగా పదవ తరగతి విద్యార్థులు గురుమిత్ర ఫౌండేషన్ వ్యవస్థాపకులు ఎల్. విజయ్ కుమారి, సాంఘిక శాస్త్ర ఉపాధ్యాయులు బి.చెంచయ్యకు కృతజ్ఞతలు తెలియజేశారు.

పశువైద్య శిబిరానికి విశేష స్పందన

విశాలాంధ్ర-చౌడేపల్లి: మండలంలోని ఏ కొత్తకోట పంచాయతీలో అంకుతోటపల్లి గ్రామం నందువైద్య శిబిరాన్ని ప్రారంభించారు పశు వైద్య ఆరోగ్య శిబిరాలు ఈనెల 31వ తేదీ వరకు అన్ని పంచాయతీల్లోనూ శిబిరాలు నిర్వహిస్తారని పుంగనూరు అసిస్టెంట్ డైరెక్టర్ మనోహర్ తెలిపారు. పుదిపట్ల పశువైద్యాధికారి దినేష్ రెడ్డి ఆధ్వర్యంలో వైద్య శిబిరాన్ని నిర్వహించారు చుట్టుపక్కల గ్రామ పంచాయతీ నుంచి అధిక సంఖ్యలో పశువులను 360 శిబిరానికి తరలించారు. ప్రథమ చికిత్సలు గర్భకోశ వ్యాధులను చూడి పరీక్షలు ముడత చర్మవ్యాధి నివారణకై జాగ్రత్తలు రైతులతో సమావేశం ఏర్పాటు చేసి పాడి అభివృద్ధికై తీసుకోవలసిన జాగ్రత్తల గురించి వివరించారు రెండో విడతగా గొర్రెలకు మేకలకు నట్టల నివారణ మందును పంపిణీ చేశారు. లేగ దూడలకు నటల నివారణ మందులు త్రాపించడం జరిగింది వైద్య శిబిరం నందు మినరలను మిక్చర్ మేత మేయుట మందులను పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో పశు వైద్య సిబ్బందది జేఈవోసుబ్రహ్మణ్యంఎహెచ్ దాము సుకన్య కుమారికీర్తన తదితరులు పాల్గొన్నారు.

సీఎం చంద్రబాబు చిత్రపటానికి పాలాభిషేకం

విశాలాంధ్ర-కార్వేటినగరం: ఈడిగ సంఘం రుణపడి ఉంటాం. రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడుకి టిడిపి పార్టీ కి నిరంతరం రుణపడి ఉంటామని రాష్ట్ర ఈడిగ సంఘ సభ్యులు లేబాకుల తంబయ్య మండల ఈడిగ సంఘ అధ్యక్షులు ఎస్ వేలాయుధం అన్నారు. శుక్రవారం కార్వేటినగరం గాండ్ల మిట్ట కూడలి వద్ద సీఎం చంద్రబాబు నాయుడు చిత్రపటానికి ఈడిగ సంఘం ఆధ్వర్యంలో పాలాభిషేకం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గతంలో ఏ ప్రభుత్వం ఈడిగ కులస్తులకు మద్యం షాపుల్లో పది శాతం ఇవ్వడం ఎంతో సంతోషకరమన్నారు. బీసీ లు ఎల్లప్పుడూ టిడిపి పార్టీ వైపే ఉంటారని పేర్కొన్నారు. జీడి నెల్లూరులో పాలసముద్రం మండలం వెదురు కుప్పంకు మద్యం షాపు కేటాయించడం సంతోషదాయకమన్నారు. జీడి నెల్లూరు ప్రభుత్వ విప్పు ఎమ్మెల్యే డాక్టర్ థామస్ కు కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో టిడిపి పార్టీ అధ్యక్షులు చెంగల్రాయ్ యాదవ్, కార్యదర్శి రాజేందర్ రెడ్డి, జీడి నెల్లూరు బీసీ సంఘం అధ్యక్షులు రవి యాదవ్, టిడిపి నాయకులు సంధాని రాంబాబు రెడ్డి ఈటికి సంఘ ఉపాధ్యక్షులు రుక్కు బాబు సభ్యులు ఎం రాజగోపాల్, నటరాజ్, ఏం రమేష్, ఎస్ నారాయణస్వామి ఎస్ రాణి, సి జయరామ్ మొరకేసన్ వై మల్లికా ఏం మోహన్, తదితరులు పాల్గొన్నారు.

బహిరంగ ప్రదేశాలలో మద్యం సేవిస్తే కఠిన చర్యలు

విశాలాంధ్ర-పాకాల: పాకాల మండలంలో బహిరంగ ప్రదేశాలలో మద్యం సేవిస్తే కఠిన చర్యలు తీసుకుంటామని పాకాల సీఐ సుదర్శన ప్రసాద్ హెచ్చరించారు. శుక్రవారం సిఐ సుదర్శన్ ప్రసాద్ ఆధ్వర్యంలో పాకాల మండలంలోని వివిధ ప్రదేశాలలో బహిరంగ ప్రదేశాలలో మద్యం సేవించే రాదంటూ సూచిక బోర్డులను పోలీసులు ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పాకాల మండలంలో రాత్రి వేళల్లో ఎక్కడ పడితే అక్కడ మద్యం సేవిస్తున్నారని, బహిరంగ ప్రదేశాలలో మద్యం సేవించడం చట్టరీత్యా నేరమన్నారు. ప్రజలు ఇకనైనా బహిరంగ ప్రదేశాల్లో మద్యం సేవించడం మానుకోవాలని లేకుంటే కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో ఎస్సై సంజీవ రాయుడు, పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

పదవీ విరమణ చేసిన ఉపాధ్యాయుడు రమేష్‌కు సన్మానం

విశాలాంధ్ర-చౌడేపల్లి: మండలంలోని పుదీపట్ల హైస్కూల్ నందు పనిచేస్తున్న ఉపాధ్యాయుడు రమేష్ కు ఘనంగా పదవి విరమణ కార్యక్రమాన్ని శుక్రవారం నిర్వహించారు. ముఖ్య అతిథులుగా ఎంఈఓ కేశవరెడ్డి పుంగనూరు ఎంఈఓ రెడ్డప్ప పెద్దపంజాణి ఎంఈఓ స్థానిక గ్రామ పెద్దల ఆధ్వర్యంలో అత్యంత వైభవంగా పదవి విరమణ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఉపాధ్యాయుడు రమేష్ హైస్కూల్ నందు మంచి పేరు సంపాదించుకున్నాడు. పిల్లలపట్ల స్నేహభావంతో మెలిగేవారని విద్యార్థుల తల్లిదండ్రులు అభినందించారు. ఈ కార్యక్రమంలో హైస్కూల్ సిబ్బంది మండలంలోని ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.

రైల్వే కళ్యాణమండపం అసాంఘిక కార్యకలాపాలకు అడ్డా

విశాలాంధ్ర-రేణిగుంట: రేణిగుంట తిరుపతి మార్గమధ్యలో ఉన్న రైల్వే కళ్యాణ మండపం శిథిలావస్థకు చేరడంతో రైల్వే అధికారులు పట్టించుకోకపోవడం వలన రాత్రి సమయాల్లో మందుబాబులకు అడ్డాగా మారడంతో అసాంఘిక కార్యకలాపాలు జరుగుతున్నాయి. అనేదానికి నిలువెత్తు నిదర్శనంగా మందు బాటిల్లు దర్శనమిస్తున్నాయి. దీనిపైన సీఆర్ఎస్ వర్క్ షాప్ పర్సనల్ ఆఫీసర్ శ్రీనివాస రావు ను విశాలాంధ్ర ప్రతినిధి వివరణ కోరగా ఆయన మాట్లాడుతూ ఈ విషయం పై అధికారుల దృష్టికి తీసుకువెళ్లానని ఆ కళ్యాణ మండపాన్ని పూర్తిగా డెమొలేషన్ చేసి దాన్ని స్థానంలో సరికొత్త కళ్యాణ మండపాన్ని నిర్మించేందుకు ప్రపోజల్ పెడతానని తద్వారా రైల్వే ఉద్యోగస్తులకు ఈ కళ్యాణ మండపం అందుబాటులోకి ఉంటుందని ఈ సందర్భంగా తెలియజేశారు.

లారీ, బైక్ ఢీ.. నలుగురికి గాయాలు

విశాలాంధ్ర-కోట: మండల పరిధిలోని వీరారెడ్డి సత్రం సమీపంలో శుక్రవారం లారీ బైకు ఢీకొనడంతో బైక్ పై వెళ్తున్న నలుగురు గాయాలు పాలైనారు. పోలీసుల వివరాల మేరకు తిమ్మనాయుడుపాలెం గ్రామానికి చెందిన శశి కుమార్, భార్య ప్రశాంతి, బంధువులైన అక్షయ, రాణీలతో కలిసి పల్సర్ బైక్ పై సూళ్లూరుపేటకు వెళ్తున్నారు. ఈ క్రమంలో వీరారెడ్డిసత్రం గ్రామం వరకు వచ్చేసరికి ఎదురుగా వస్తున్న లారీ ఢీకొంది దీంతో రోడ్డుపై పడిపోవడంతో నలుగురు గాయాల పాలయ్యారు.శశి కుమార్, ప్రశాంతిలకు తీవ్ర గాయాలు అవ్వడంతో నెల్లూరులోని వైద్యశాలకు తరలించారు. కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు పోలీసులు తెలిపారు.

ఆర్యవైశ్యుల సంక్షేమానికి ప్రభుత్వం కట్టుబడి ఉంది

ఎమ్మెల్యే ఆరణి శ్రీనివాసులు

విశాలాంధ్ర-తిరుపతి: ఆర్యవైశ్యుల సంక్షేమానికి ఎన్డీఏ కూటమి ప్రభుత్వం కట్టుబడి ఉందని ఎమ్మెల్యే ఆరణి శ్రీనివాసులు చెప్పారు. ఆర్యవైశ్యుల ఆరాధ్య దైవం వాసవి కన్యకా పరమేశ్వరి ఆత్మార్పణ దినోత్సవాన్ని ప్రభుత్వమే అధికారికంగా నిర్వహించడమే ఇందుకు ఉదాహరణ అని ఆయన అన్నారు. శుక్రవారం ఉదయం కొత్త వీధిలో కొలువైన వాసవి కన్యకా పరమేశ్వరి అమ్మవారికి తన సతీమణి సత్యవతితో కలిసి ఎమ్మెల్యే ఆరణి శ్రీనివాసులు సారె సమర్పించారు. అనంతరం జరిగిన పూజల్లో ఎమ్మెల్యే దంపతులు పాల్గొన్నారు. సందర్భంగా ఎమ్మెల్యే ఆరణి శ్రీనివాసులు మాట్లాడుతూ ఎన్నికల మేనిఫెస్టోలో ఆర్యవైశ్యులకు ఇచ్చిన ప్రతి హామీని ప్రభుత్వం ఒక్కొక్కటిగా నెరవేరుస్తోందని అన్నారు. ఇందులో భాగంగా కన్యకా పరమేశ్వరి అమ్మవారి ఆత్మార్పణ దినోత్సవాన్ని అధికారికంగా ప్రభుత్వం నిర్వహించిందని ఆయన తెలిపారు. ఆర్యవైశ్యుల్లోని చిరు వ్యాపారులకు వడ్డీ లేని రుణం ఇచ్చేందుకు ప్రభుత్వం సిద్ధంగా ఉన్నట్లు ఆయన చెప్పారు. ఆర్యవైశ్యులు తమ వ్యాపారాన్ని స్వేచ్ఛగా నిర్వహించుకునేందుకు తన వంతు సహకరిస్తానని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో వాసవి కన్యకా పరమేశ్వరి దేవస్థానం అధ్యక్షులు పామిడి సత్యనారాయణ, ఆర్యవైశ్య సంఘం అధ్యక్షులు దిండికుర్తి నరసింహులు, శిరీష, మంజునాథ్, హేమచంద్ర కుమార్, వెంకటేష్ గుప్తా తదితరులు పాల్గొన్నారు.

నేటి నుండి పెంచిన రిజిస్ట్రేషన్ చార్జీలు అమలు

- సబ్ రిజిస్ట్రార్ నంద కిషోర్

విశాలాంధ్ర-గూడూరు: గ్రామీణ, పట్టణ ప్రాంతాల్లో రిజిస్ట్రేషన్ల విలువల సవరణ చేస్తూ రాష్ట్ర ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసింది. పెరిగిన చార్జీలు ఫిబ్రవరి 1 శనివారం నుండి అమల్లోకి రానున్న నేపథ్యంలో శుక్రవారం తిరుపతి జిల్లా గూడూరు సబ్ రిజిస్ట్రార్ కార్యాలయం కిటకిటలాడింది. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక తొలిసారిగా రిజిస్ట్రేషన్ ధరల పెంపుదలకు చర్యలు తీసుకుంది. గతంలో వైసీపీ ప్రభుత్వం మాదిరి ఎడాపెడా పెంచకుండా ముందుగానే ప్రజల నుంచి పెంపుదలపై అభ్యంతరాలు, సూచనలు స్వీకరించి అందుకు అనుగుణంగా కొన్ని ప్రాంతాల్లో ప్రభుత్వ రిజిస్ట్రేషన్ విలువలు పెంచింది. ఈ పెంచిన విలువల ప్రకారం ఫిబ్రవరి ఒకటో తేదీ నుంచి రిజిస్ట్రేషన్లు జరగనుండటంతో ఆ ధరల భారం పడకుండానే చాలా మంది అప్రమత్తమయ్యారు. శుక్రవారం భారీగా తరలివచ్చి భూములు, స్థలాల రిజిస్ట్రేషన్ చేయించుకున్నారు. ప్రజలకు వెసులుబాటు కల్పించేలా రిజిస్ట్రేషన్ చార్జీలు అమలు కానున్నాయని గూడూరు సబ్ రిజిస్ట్రార్ నందకిషోర్ తెలిపారు.

విద్యార్థులలో క్రీడా చైతన్యమే లక్ష్యం

విశాలాంధ్ర-గంగవరం: విద్యార్థులు, యువతలో క్రీడల పట్ల అనురక్తి కల్పించడంలో భాగంగా కేంద్ర ప్రభుత్వ క్రీడా మంత్రిత్వ శాఖ ద్వారా చిత్తూరు నెహ్రూ యువ కేంద్రం మరియు గంగవరం సంజీవని యూత్ వెల్ఫేర్ అసోసియేషన్ సంయుక్తంగా గంగవరం జెడ్పీ హైస్కూల్ నందు ఆదివారం క్రీడా పోటీలు నిర్వహించారు. వాలీబాల్ విభాగం నందు గంగవరం వినాయక టీం మొదటి బహుమతి, శివాజి వివేకానంద టీం రెండవ బహుమతి, బ్యాడ్మింటన్ విభాగం నందు టి.కిరణ్ కుమార్ మొదటి బహుమతి, ఎన్.నవీన్ బాబు రెండవ బహుమతి గెలుపొందారు. విజేతలకు మరియు పాల్గొన్న క్రీడాకారులకు జిల్లా నెహ్రూ యువ కేంద్ర మరియు సంజీవని యూత్ వెల్ఫేర్ అసోసియేషన్ ఆధ్వర్యంలో సర్టిఫికెట్లు, మెడల్స్ ప్రధానం చేసారు. ఇక్కడ గెలుపొందిన వారిని ఈ నెలాఖరులో జిల్లా స్థాయి పోటీలకు ఎంపిక చేసి పంపనున్నట్లు నిర్వాహకులు తెలిపారు. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథులుగా చిత్తూర్ డిస్ట్రిక్ యూత్ కోఆర్డినేటర్, సంజీవిని యూత్ వెల్ఫేర్ అసోసియేషన్ అధ్యక్షులు మరియు స్వాభిలంబిన భారత్ అభియాన్ డిస్ట్రిక్ కన్వీనర్, యు ఎస్.ఉమా మహేష్, శ్రీపురం సీతారామయ్య జెడ్పీ హైస్కూల్ ప్రధానోపాధ్యాయురాలు రూపాదేవి, ఉపాధ్యాయులు మల్లిచెట్ల దేవేంద్ర, జిల్లా గ్రామ వార్డు ఉద్యోగుల సంఘం అధ్యక్షుడు రమణ తదితరులు పాల్గొన్నారు.

పౌరహక్కులపై అవగాహన పెంచుకోండి

- ఎస్ఐ ఈశ్వరయ్య

విశాలాంధ్ర-తొట్టంబేడు: పౌరహక్కులపై ప్రతి ఒక్కరూ అవగాహన పెంచుకోవాలని తొట్టంబేడు ఎస్ఐ ఈశ్వరయ్య అన్నారు. తొట్టంబేడు మండలం కారాకొల్లు పంచాయతీ దొంగలముదూరులో శుక్రవారం పౌరహక్కుల దినోత్సవం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎస్ఐ ఈశ్వరయ్య మాట్లాడుతూ... మారుతున్న కాలానికి అనుగుణంగా చట్టాల గురించి తెలుసుకోవాల్సిన అవసరం ఉందన్నారు. పౌర హక్కులపై అవగాహన ఉంటే సత్వరంగా న్యాయం పొందవచ్చన్నారు. గ్రామీణ ప్రాంతాల్లో ఎస్సీ, ఎస్టీలకు చట్టాలు, హక్కులపై అవగాహన కల్పించడానికే ప్రభుత్వ ఆదేశాల మేరకు పౌరహక్కుల దినోత్సవాలు నిర్వహిస్తున్నామన్నారు. బాల్య వివాహాలు చట్టరీత్యా నేరమని... బాల్యంలో వివాహాలు చేయడం వలన ఆరోగ్యం దెబ్బతినడంతో పాటు... ఆ ప్రభావం భావితరాలపై పడుతుందన్నారు. ఇక అర్హులందరూ ప్రభుత్వ పథకాలు పొందడానికి రేషన్, ఆధార్, ఓటరు కార్డులు పొందాలన్నారు. ఒకవేళ వీటిలో ఏవైనా లేకుంటే సచివాలయాల ద్వారా తీసుకోవాలని ఆయన సూచించారు. ఎవరైనా వెట్టి చాకిరీలో మగ్గుతుంటే ప్రభుత్వ అధికారుల దృష్టికి తీసుకు రావాలని ఎస్ఐ ఈశ్వరయ్య కోరారు. ఇక దొంగలముదూరు దళిత కాలనీ వాసులకు సంబంధించి స్మశాన స్థలం ఆక్రమించారని... స్మశానానికి వెళ్లడానికి కూడా దారి లేదని స్థానికులు కొందరు అధికారుల దృష్టికి తీసుకువచ్చారు. ఈ సమస్యను పరిష్కరిస్తామని అధికారులు హామీ ఇచ్చారు. అదేవిధంగా దొంగలముదూరులో తాగునీటి సమస్య పరిష్కరించాలని... సిమెంటు రోడ్డు నిర్మించాలని... అర్హులైన పేదలందరికీ ఇంటి స్థలాలు ఇచ్చి పక్కా గృహాలు నిర్మించి ఇవ్వాలని స్థానికులు విజ్ఞప్తి చేశారు. ఇందుకు అధికారులు సానుకూలంగా స్పందించారు. ఈ సమావేశంలో ఎంపీడీవో సురేంద్రనాథ్, ఆర్ఐ నాగరాజు, సీనియర్ అసిస్టెంటు నారాయణ తదితరులు పాల్గొన్నారు.

ప్రధానోపాధ్యాయులు బండ్ల సుధాకర్‌కు ఘనసన్మానం

విశాలాంధ్ర-చిల్లకూరు: పారిచెర్లవారిపాళెం ప్రధానోపాధ్యాయులు గా పనిచేసిన బండ్ల సుధాకర్ దంపతులకు శుక్రవారం ఘన సన్మానం జరిగింది. సుదీర్ఘ కాలం పనిచేసి పాఠశాలలో అభివృద్ధి పనులు మరియు పదవ తరగతి ఫలితాలు మరియు పాఠశాల లో విద్యాభ్యాసం చేస్తున్న విద్యార్థినీ విద్యార్థుల సర్వతోముఖాభివృద్ధి కోసం సుధాకర్ చేసిన సేవలు అమూల్యమైనవని, వెలకట్టలేనివి అని ప్రశంసించారు. పాఠశాల ఉపాధ్యాయినీ ఉపాధ్యాయులకు విద్యార్థులకు, స్థానిక నాయకులకు మరియు విద్యాశాఖ అధికారుల మధ్య మంచి సమన్వయంతో అన్ని రంగాలలో అత్యుత్తమ ఫలితాలు రాబట్టిన బండ్ల సుధాకర్ భవిష్యత్తు లో ఆయురారోగ్యాలతో ఆయన, కుటుంబ సభ్యులు ఉండాలని ఆకాంక్షించారు. ప్రధానోపాధ్యాయులు మధుకర్, మరో హెచ్ యం విజయలక్ష్మి, సర్పంచ్ అరుణమ్మ, విద్యాకమిటీ ఛైర్మన్ షకీలా, ఉపాధ్యాయులు ప్రజేంద్రరెడ్డి, మస్తానమ్మ, విజయలక్ష్మి, మాధవయ్య, చంద్రశేఖర్, మంజుశ్రీ, సురేంద్ర, శ్రీనివాసులు, కామేశ్వరి, ఆదిలక్ష్మి, నాగభూషణ, మస్తానయ్య, గ్రామస్తులు, దాతలు విద్యార్థినీ విద్యార్థులు, వారి తల్లిదండ్రులు తదితరులు పాల్గొని బండ్ల సుధాకర్ సన్మాన కార్యక్రమం విజయవంతం చేసారు.

అంగన్వాడీ కేంద్రాలను అభివృద్ధి పథంలో నడపాలి

- ఐసిడిఎస్ సీడీపీఓ పద్మసునంద

విశాలాంధ్ర-వెదురుకుప్పం: అంగన్వాడి కేంద్రాలు అన్నివిధాలా అభివృద్ధి పథంలో నడపాలని కార్వేటినగరం ఐసిడిఎస్ ప్రాజెక్టు సీడీపీఓ పద్మసునంద వివరించారు. శుక్రవారం స్థానిక మండల పరిషత్ సమావేశ హాలులో ఏర్పాటు చేసిన సమావేశంలో ఆమె మాట్లాడుతూ.. ప్రభుత్వం ప్రవేశపెట్టిన సాక్ష్యం పథకం కింద పోషణ వాటికలు (కూరగాయలు పండించడం), ఇంకుడు గుంతలు,కిశోరి వికాసం, పిల్లలకు ఆధార్ ఎన్రోల్, తదితర కార్యక్రమాలు సమన్వయంతో చేపట్టి ప్రభుత్వ సేవలు అందించాలన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపిడిఓ అమరనాథ్, పీఆర్ ఏఈ మధుసూదన్ రెడ్డి, ఐసిడిఎస్ సూపర్వైజర్లు శకుంతల, భారతి, మహిళా సంరక్షణ కార్యదర్శులు తదితరులు పాల్గొన్నారు.

భూముల రిజిస్ట్రేషన్ల కోసం బారులు తీరిన విక్రయదారులు

విశాలాంధ్ర-రేణిగుంట: ఫిబ్రవరి ఒకటో తేదీ నుంచి 10 నుండి 20 శాతం భూముల రిజిస్ట్రేషన్ చార్జీలు పెంచుతున్నట్లు రాష్ట్ర ప్రభుత్వం ప్రకటించడంతో 31వ తేది శుక్రవారం రాత్రి 8 గంటలు అవుతున్న రేణిగుంట సబ్ రిజిస్టర్ కార్యాలయంలో భూములు రిజిస్ట్రేషన్ చేసుకునేందుకు విక్రయ దారులు బారులు తీరారు. ఇప్పటివరకు ఈ ఒక్కరోజు మాత్రం 50 నుంచి 60 రిజిస్ట్రేషన్లు జరిగినట్లు అధికారులు తెలుపుతున్నారు.

వివాహిత అదృశ్యం

విశాలాంధ్ర-సూళ్లూరుపేట: పట్టణానికి చెందిన కొండూరు రమ్య (29) ఈనెల 24వ తారీకు నుండి కనబడుటలేదంటూ ఆమె కుటుంబ సభ్యులు శుక్రవారం స్థానిక పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు చేసినట్లు ఎస్సై వి.బ్రహ్మనాయుడు తెలియజేశారు. కొండూరు రమ్యకు వివాహమై ఓ కుమార్తె ఉన్నట్లు భర్తతో కలిసి బెంగళూరులో ఉంటూ కుటుంబ కలహాలతో నెలరోజుల నుండి వారి తల్లిదండ్రుల వద్ద ఉన్నట్లు తెలిపారు. పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టినట్లు తెలియజేశారు.

గృహనిర్మాణాల కోసం దరఖాస్తులు చేసుకోండి

విశాలాంధ్ర-వెదురుకుప్పం: అర్హులైన లబ్దిదారులు గృహనిర్మాణాల కోసం దరఖాస్తులు చేసుకోవాలని ఎంపిడిఓ అమరనాథ్ చెప్పారు. శుక్రవారం మండల పరిషత్ కార్యాలయ సమావేశ హాలులో ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ ఇందిరా అవాస యోజన పథకం కింద 2 లక్షల 50 వేలు ఇంటి నిర్మాణం కోసం మంజూరు అవుతుందన్నారు. అలాగే 2019 నుండి 2024 మధ్య నిర్మించిన ఇంటి నిర్మాణాలు పూర్తి చేయాలని కోరారు. దరఖాస్తుదారులు ఆయా పంచాయితీ సచివాలయాలలో గాని మండల గృహనిర్మాణ శాఖ కార్యాలయంలో సమర్పించాలన్నారు. దరఖాస్తుతో పాటు లబ్ధిదారులైన భార్య భర్తల ఆధార్ కార్డు నకళ్ళు,రేషన్ కార్డు, ఇంటి పట్టా, జత చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో ఈఓ అండ్ పిఆర్డీ పురుషోత్తమ్, హౌసింగ్ ఏఈ వృద్ధి, పంచాయితీ కార్యదర్శులు, ఇంజినీరింగ్ అసిస్టెంట్లు తదితరులు పాల్గొన్నారు.

ఘనంగా నల్లపురెడ్డి గోపాల్ రెడ్డి వర్ధంతి

విశాలాంధ్ర-కోట: కీ.శే. నల్లపరెడ్డి గోపాల్ రెడ్డి 36వ వర్ధంతి వేడుకలు కోటలో శుక్రవారం ఘనంగా జరిగాయి. ఈ సందర్భంగా పట్టణంలోని గోపాల్ రెడ్డి విగ్రహానికి పలువురు నాయకులు, అభిమానులు ఘన నివాళ్ళు అర్పించారు. గోపాల్ రెడ్డి తనయుడు శ్రీ కోటమ్మతల్లి దేవాలయం ఛైర్మెన్ నల్లపరెడ్డి జగన్మోహన్ రెడ్డి ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన గోపాల్ రెడ్డి వర్ధంతి కార్యక్రమానికి కోట, వాకాడు, చిట్టమూరు మండలాల నుంచి నల్లపరెడ్డి కుటుంబ అభిమానులు, పార్టీలకతీతంగా హాజర య్యారు. నల్లపరెడ్డి జగన్మోహన్ రెడ్డితో పాటు నల్లపరెడ్డి వినోద్ కుమార్ రెడ్డి, నల్లపరెడ్డి కార్తీక్ రెడ్డి, షేక్ జలీల్ అహ్మద్, తీగల సురేష్ బాబు, పలగాటి భాస్కర్ రెడ్డి, పాదర్తి కోటారెడ్డి, కొనిశెట్టి రమేష్, మంగాపురం రమేష్ బాబు, మీజూరు మల్లికార్జున్ రావు, తిరుమలశెట్టి కోటేశ్వరరావు, మర్రి అనీల్, తల్లం శ్రీనివాసులు, గోపాల్ రెడ్డి విగ్రహానికి పూలమాలలు వేసి నివాళ్ళు అర్పించారు. వారు మీడియాతో మాట్లాడుతూ నల్లపరెడ్డి సోదరుల్లో ఒకరైన నల్లపరెడ్డి గోపాల్ రెడ్డి ఈ ప్రాంత పేదల కోసం ఎంతో శ్రమించారని, నల్లపరెడ్డి చంద్రశేఖర్ రెడ్డి, నల్లపరెడ్డి శ్రీనివాసులు రెడ్డి రాష్ట్ర రాజకీయాల్లో బిజీగా ఉంటే కోట, వాకాడు, చిట్టమూరు మండలాల్లోని ప్రజల సంక్షేమం కోసం గోపాల్ రెడ్డి కృషి తమ ఆస్తులు సైతం త్యాగం చేశారని కొనియాడారు. అలాంటి మహనీయులను స్మరించు కోవడం ఆనందంగా ఉన్నట్లు చెప్పారు. ఈ కార్యక్రమంలో యరటపల్లి మధుసూదన్ రెడ్డి, చిల్లకూరు దశరథ రామిరెడ్డి, వాకాటి బాలకృష్ణ రెడ్డి, సర్పంచ్ ఇండ్ల వెంకటరమణమ్మ, కొకర్ల మధుయాదవ్, తన్నమాల వెంకటకృష్ణారెడ్డి, రఘురామి రెడ్డి, జితేంద్ర రెడ్డి, శ్రీరాం గురుస్వామి, ఉలవకాయల ప్రసాద్, కోటేశ్వర ప్రసాద్, సారంగం రమేష్ బాబు, నర్రమాల రమణయ్య, అల్లం రమణయ్య, ఆవుల సుబ్బయ్య, వెంపులూరు బాబురావు, సిద్ధపరెడ్డి పోలమ్మ, మర్రి పోలయ్య, గూడూరు కిరణ్, నందం మోహన్, శరవణన్ తదితరులు పాల్గొన్నారు.

అడవిలో పెద్దిరెడ్డి భూదందా

- వందల ఎకరాల్లో విలాసవంతమైన భవనం - ఎస్ఎస్ కెనాల్ కు క్లియరెన్స్ లేని శ్రద్ధ
- ఓటేరు భూముల దోపిడికి టీడీపీ నేతలతో కలిసి కుట్ర - ఏపీఐఐసీ భూములను కాజేశారు
- సమగ్ర విచారణకు శ్రీకాళహస్తి ఎమ్మెల్యే బొజ్జల డిమాండ్

విశాలాంధ్ర-శ్రీకాళహస్తి: అడవిలో అటవీ భూములను హస్తగతం చేసుకుని దర్జాగా విలాసవంతమైన భవంతిని నిర్మించేశారు. మామిడితోట, పశువుల శాలతోపాటు వివిధ నిర్మాణాలు చేశారు. అటవీ భూముల్లో ఆయన వ్యవసాయ క్షేత్రానికి రోడ్డు నిర్మాణం. ఇదంతా రాజమౌళి సినిమాలోని గ్రాఫిక్ అనుకుంటే పొరపాటు వైసీపీలో కీలకంగా వ్యవహరించిన మాజీ మంత్రి పెద్దిరెడ్డి అడవి దోపిడీ అని శ్రీకాళహస్తి ఎమ్మెల్యే బొజ్జల వెంకట సుధీర్ రెడ్డి వ్యాఖ్యానించారు. శ్రీకాళహస్తి పట్టణంలోని పంచాయతీరాజ్ అతిథిగృహంలో శుక్రవారం నిర్వహించిన మీడియా సమావేశంలో పెద్దిరెడ్డి భూదోపిడీపై ఆరోపణలు చేశారు. చిత్తూరు జిల్లా మంగళంపేట పరిధిలో పెద్దిరెడ్డి కుటుంబం భూదందాకు అంతులేకుండాపోయిందన్నారు. రిజర్వు ఫారెస్టు మధ్యలో పెద్దిరెడ్డికి పట్టా భూములు ఏలా వచ్చాయని ప్రశ్నించారు. చుట్టుపక్కల ఒక్క పట్టా భూమి కూడా లేదన్నారు. కానీ అటవీ మంత్రి పెద్దిరెడ్డి అడవిలో తన సామ్రాజ్యాన్ని నిర్మించుకున్నారని విమర్శించారు. రికార్డులను తారుమారుచేసి తన కుటుంబ సభ్యుల పేరుతో రికార్డులను సృష్టించి ఆన్ లైన్ లో నమోదు చేయించారన్నారు. ఈ కబ్జా భూములకు రోడ్డును నిర్మించుకున్నారని తెలిపారు. ఈ రోడ్డును ఏ నిధులతో వేశారో తేల్చాల్సి ఉందన్నారు. ఎస్ఎస్ కెనాల్ కు అటవీ నుంచి తొమ్మిది ఎకరాలకు క్లియరన్స్ ఇప్పించుకోకుండా అడవిలో వందలాది ఎకరాలను దోచుకోవడం దారుణమన్నారు. 952 నాటి సర్వే ప్రకారం రూపొందించిన గ్రామ పటం, శాటిలైట్ మ్యాప్స్ ప్రకారం చూస్తే ఆ రెండు సర్వే నంబర్లలోని భూమి ఊరికి దగ్గరగా కనిపిస్తుండగా, పెద్దిరెడ్డి వ్యవసాయక్షేత్రం మాత్రం అక్కడికి చాలా దూరంగా ఉందని తెలిపారు. దీనిలో లోగుట్టు బయటపడాలంటే లోతైన దర్యాప్తు జరగాలన్నారు. భూ ఆక్రమణ వివరాలు తెలియజేస్తూ.. మంగళంపేట రెవెన్యూ గ్రామ పరిధిలో గ్రామానికి చాలా దూరంగా అడవిలో 295 సర్వే నంబరులో 17.69 ఎకరాలు, 296 సర్వే నంబరులో 6 ఎకరాల పట్టా భూమి ఉన్నట్లు ఫెయిర్ అడంగల్, ఫీల్డ్ మెజర్‌మెంట్ బుక్ (ఎఫ్ఎంబీ)లో స్పష్టంగా రికార్డు అయ్యిందన్నారు. దానికి సరిహద్దులుగా రిజర్వు ఫారెస్ట్ ఉన్నట్టు రికార్డుల్లో ఉందని తెలిపారు. ఆ రెండు సర్వే నంబర్లలోని పట్టా భూమి మొత్తం పెద్దిరెడ్డి కుటుంబం స్వాధీనంలో ఉందని చెప్పారు. వాటిలో పెద్దిరెడ్డి కుటుంబానికి ఎంత భూమి ఉంటుందని అడిగితే.. ఎవరిని అడిగినా 17.69+ 6= 23.69 ఎకరాలనే కదా చెబుతారు.. అవే సర్వే నంబర్లలో (తర్వాత సబ్‌డివిజన్ చేశారు) పెద్దిరెడ్డి, ఆయన కుమారుడు మిథున్‌రెడ్డి, పెద్దిరెడ్డి లక్ష్మీరెడ్డి, పెద్దిరెడ్డి ఇందిరమ్మల పేరు మీద 2000, 2001 సంవత్సరాల్లో 45.8 ఎకరాల భూమి రిజిస్ట్రేషన్ జరిగిందని చెప్పారు. దేశిరెడ్డి సర్వేశ్వర్‌రెడ్డి, చెంగారెడ్డి, శ్రీరాములురెడ్డి, మంగమ్మల నుంచి వారు ఆ భూమి కొన్నట్లు రిజిస్ట్రేషన్ పత్రాల్లో ఉంది. అంటే 23.69 ఎకరాల భూమి.. 45.8 ఎకరాలకు పెరిగిందని, ఈ గ్రోత్ అంతటితో ఆగలేదన్నారు. రెవెన్యూ రికార్డుల్లో (అడంగల్)లో 295/1ఎ, 295/1బి, 295/1సి, 295/1డి, 296/1, 296/1బి సర్వే నంబర్లలో పెద్దిరెడ్డి, ఆయన కుటుంబసభ్యుల పేరు మీద 75.75 ఎకరాల భూమి ఉన్నట్టు నమోదైందని తెలిపారు. ఇక్కడ 45.8 ఎకరాలు కాస్తా 75.75 ఎకరాలకు పెరిగిందన్నమాట! 295/1ఇ సర్వే నంబర్‌లో ఉన్న మరో 1.8 ఎకరాల్ని అడంగల్‌లో 'డమ్మీ'గా చూపించారని చెప్పారు. పెద్దిరెడ్డి కుటుంబం అటవీ భూమిని భారీగా కబ్జా చేసిందని, ఆ 75.75 ఎకరాలతో పాటు, మరో 30 ఎకరాల వరకు వారి ఆధీనంలో ఉందని అనుమానాలు వక్తమవుతున్నాయని పేర్కొన్నారు. ఈ ప్రశ్నలకు సమాధానం చెప్పగలవా పెద్దిరెడ్డి అని నిలదీశారు. మంగళంపేట రెవెన్యూ పరిధిలో పెద్దిరెడ్డి కుటుంబం భూములున్న ప్రాంతానికి పక్కనగానీ, అక్కడికి సమీపంలోగానీ ఇంకెవరికీ పట్టా భూముల్లేవన్నారు. పెద్దిరెడ్డి కుటుంబానికి మాత్రమే అడవి మధ్యలో పట్టాభూములు ఎలా వచ్చాయని బొజ్జల ప్రశ్నించారు. 295, 296 సర్వే నంబర్లలో ఎఫ్ఎంబీ, ఫెయిర్ అడంగల్ ప్రకారం 23.69 ఎకరాలుంటే, 75.75 ఎకరాలున్నట్టు ఆన్‌లైన్‌లో ఎలా నమోదు చేశారని నిలదీశారు. అదనంగా 52.06 ఎకరాల భూమి ఎక్కడి నుంచి వచ్చింది? అటవీ భూమిని ఆక్రమించుకుని పట్టాభూమిలో కలిపేసుకున్నారా? రెవెన్యూ అధికారుల్ని మేనేజ్ చేసి ఆన్‌లైన్‌లో ఎక్కించుకున్నారా? 295, 296 సర్వే నంబర్లను ఎందుకు సబ్‌డివిజన్ చేశారు? అని ప్రశ్నించారు. అలాగే 295/1ఎలో పెద్దిరెడ్డి మిథున్‌రెడ్డి పేరిట 2009 జులై 1న 10 ఎకరాల్ని ఆన్‌లైన్‌లో ఎంటర్ చేశారని, 2017 అక్టోబరు 24న దానిలో మార్పులు చేసి, పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి పేరు మీదకు మార్చారని, 10 ఎకరాలు కాస్తా ఈసారి 15 ఎకరాలు అయిపోయింది? ఇదెలా సాధ్యమైందన్నారు. 295/1సి సర్వే నంబరులో ఎన్.షంషుద్దీన్ పేరిట ఉన్న 15 ఎకరాల్ని 2010 జులై 1న పి.లక్ష్మణరెడ్డి పేరు మీద రెవెన్యూ రికార్డుల్లో నమోదు చేశారని, ఆ భూమి 2015 మే 26న పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి పేరు మీదకు మారిందని తెలిపారు. 2017 అక్టోబరు 24న పెద్దిరెడ్డి మిథున్‌రెడ్డి పేరు మీదకు మారింది. ఈసారి 15 ఎకరాలు కాస్తా 21 ఎకరాలకు పెరిగింది? ఇదెక్కడి చోద్యం అని ప్రశ్నించారు. పెద్దిరెడ్డి కుటుంబం ఆన్‌లైన్‌లో అదనంగా ఎక్కించుకున్న భూములతోపాటు, మరో 30 ఎకరాల వరకు ఆక్రమించుకుందని, ఆ కుటుంబానికి అక్కడ 100 ఎకరాల వరకు భూములున్నాయని నిఘా విభాగం చెబుతోందని తెలిపారు.

వైసీపీలో 'భూ'చోళ్లు ఎక్కువ... వైసీపీలో కొంత మంది రెడ్ల భూదాహాలు దాచినా దాగవన్నారు. ఏపీఐఐసీ భూములను కూడా వదలలేదని ఎమ్మెల్యే బొజ్జల సుధీర్ రెడ్డి ఆరోపించారు. మాజీ మంత్రి పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి, శ్రీకాళహస్తి మాజీ ఎమ్మెల్యే బియ్యపు మధుసూదన్ రెడ్డిలు తమ కుటుంబ సభ్యుల పేర్లతో రికార్డులు సృష్టించారని తెలిపారు. పారిశ్రామిక పరిధిలో వీళ్లకు భూములు ఎక్కడ నుంచి వచ్చాయని ప్రశ్నించారు. ఏపీఐఐసీకి సంబంధించిన భూమిని వైసీపీ కార్యాలయానికి రెండు ఎకరాలు కేటాయించినట్లు మార్పులు చేశారన్నారు. తిరుపతిలోని ఓటేరు చెరువును కాజేయడానికి వైసీపీలోని రెడ్డి సామాజిక వర్గంలోని పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి, ఆర్కే రోజారెడ్డి, చెవిరెడ్డి భాస్కర్ రెడ్డిలు ప్రయత్నాలు చేసిన మాట వాస్తవం కాదనని ప్రశ్నించారు. ఇప్పుడు కూటమి ప్రభుత్వం వచ్చే సరికి ఏలాగైనా ఓటేరు భూములను దోచుకోవడానికి తెలుగుదేశం పార్టీకి చెందిన కొంత మంది నాయకులతో కలిసి ప్రస్తుతం ఆ బ్యాచ్ రంగంలోకి దిగిందని ఆరోపించారు. ఓటేరు భూములపై సమగ్ర విచారణ చేపట్టాలని ఆయన డిమాండ్ చేశారు. రాష్ట్రాన్ని అధోగతి పాలుచేసి నేడు జగన్ విమర్శలు రాష్ట్రాన్ని ఐదేళ్లపాటు అధోగతి పాలు చేస్తే ఇప్పుడు అభివృద్ధి పథంలో నడిపిస్తున్న ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడుపై జగన్ అండ్ కో చేస్తున్న విమర్శలు చేయడం హాస్యాస్పదంగా ఉందని ఎమ్మెల్యే బొజ్జల సుధీర్ రెడ్డి అన్నారు. ఎక్కడా ఒక్క అభివృద్ధి పని చేయకుండా లక్షల కోట్ల అప్పులతో రాష్ట్రాన్ని దివాల తీసేలా చేశారని విమర్శించారు. ప్రజాధనాన్ని ఇష్టారాజ్యంగా దోచుకోవడమే కాక ఎక్కడ చూసినా భూదోపిడీ చేస్తూ చెలరేగిపోయారని దుయ్యబట్టారు. అటువంటి నేతలిప్పుడు కాకమ్మ కబుర్లు చెబితే ప్రజలు వినే పరిస్థితి లేదన్నారు. తాము అధికారంలోకి వస్తే టీడీపీ నాయకుల అంత చూస్తామంటూ పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి చేసిన వ్యాఖ్యలపై తీవ్రంగా మండిపడ్డారు. వైసీపీ మునిగిపోయిన నావా అని ఎద్దేవా చేశారు. తమ తప్పులను కప్పి పుచ్చుకోవడానికి ఆవేశ పూరితమైన వ్యాఖ్యలు చేస్తే చెల్లుబాటు అయిపోతుందనుకోవడం హాస్యాస్పదమన్నారు. ఇప్పటికైనా నీతి నిజాయితీతో హుందాతనంతో వ్యవహరించాలని సూచించారు.

36వ రహదారి భద్రతా మాసోత్సవాలు

జిల్లా రవాణా శాఖ ఆధ్వర్యంలో ర్యాలీ



విశాలాంధ్ర-తిరుపతి కలెక్టరేట్: 36వ రహదారి భద్రతా మాసోత్సవాల్లో భాగంగా తిరుపతి నగరం లోని స్విమ్స్ సర్కిల్లో స్థానిక జిల్లా రవాణా శాఖ అధికారి కొర్రపాటి మురళీమోహన్ ఆదేశాల మేరకు జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ బాలకృష్ణ నాయక్, మోటార్ వాహనాల తనిఖీ అధికారి అతికానాజ్, రహదారి భద్రతా విభాగ వైద్యురాలు డాక్టర్ పూజ వాణి ఉపాధ్యాయ గుడ్ సమారిటన్ ప్రచార కార్యక్రమాన్ని నిర్వహించారు. రహదారి ప్రమాదాలు జరిగినప్పుడు క్షతగాత్రులని తక్షణమే వైద్యశాలకు తరలించే ప్రక్రియలో సహాయపడే ఒక మంచి సమారిటన్ ను గుర్తించి వారికి ప్రోత్సాహకంగా బహుమతి రూపంలో 5000 రూపాయలు నగదు మరియు ప్రశంసా పత్రం ఇవ్వబడునని ఈ సందర్భంగా జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి తెలియజేశారు. రహదారి లో ప్రమాదం జరిగినప్పుడు క్షతగాత్రుని తరలించే అంశంలో సహాయపడిన వ్యక్తికి పోలీస్ నుంచి మరియు న్యాయస్థానం నుంచి సరైన రక్షణ ఉంటుందని మోటరోహాణ చట్టం 1988 లోని సెక్షన్ 134ఏ, మరియు సెంట్రల్ మోటార్ వెహికల్ రూల్స్ 168 మరియు 169 ల ద్వారా చట్టబద్ధమైన రక్షణ కల్పించబడిందని మోటార్ వాహనాలు తనిఖీ అధికారి అతికానాజ్ తెలియజేశారు. ఈ చట్టం ప్రకారం క్షతగాత్రులకు సాయం చేసిన వ్యక్తి యొక్క వివరాలు తెలపవలసిన నిర్దిష్ట అవసరం లేదని కూడా తెలియజేశారు. వైద్యురాలు పూజవాణి జయరాం మాట్లాడుతూ రోడ్డు ప్రమాదం జరిగిన మొదటి గంట అంటే గోల్డ్ అవర్ లోపు బాధితులకి సరైన వైద్య చికిత్స అందితే ప్రాణాలు కాపాడవచ్చని అందువలన ఈ గుడ్ సమారిటన్ చట్టం ఉపయోగపడుతుందని తెలియజేశారు. పాత మెటర్నిటీ ఆసుపత్రి నుండి సిమ్స్ హాస్పిటల్ వరకు జిల్లా ప్రధాన వైద్య ఆరోగ్యశాఖ అధికారి కార్యాలయ సిబ్బందితో ప్రచార ర్యాలీ నిర్వహించారు.

ఎస్సీ సంక్షేమ సాధికార అధికారిగా విక్రమ్ కుమార్ రెడ్డి

విశాలాంధ్ర - తిరుపతి కలెక్టరేట్ : తిరుపతి జిల్లా ప్రస్తుతం ఎస్సీ సంక్షేమ, సాధికార అధికారిగా పని చేస్తున్న యు.చెన్నయ్య ను చిత్తూరు జిల్లా ఎస్సీ సంక్షేమ, సాధికార అధికారిగా డిప్యుటేషన్ పై నియమిస్తూ అలాగే వారికి ఎస్సీ కార్పొరేషన్ కార్య నిర్వహణా ధికారిగా అదనపు బాధ్యతలు అప్పగిస్తూ ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం జి.ఓ విడుదల చేసింది. ఈ మేర కు తిరుపతి జిల్లా ఎస్సీ సంక్షేమ, సాధికార అధికారి బాధ్యతల నుండి రిలీవ్ అవగా తిరుపతి జిల్లాకు నూతన జిల్లా ఎస్సీ సంక్షేమ, సాధికార అధికారిగా డైరెక్టరేట్ నుండి వచ్చిన విక్రమ్ కుమార్ రెడ్డి శుక్రవారం బాధ్యతలు స్వీకరించిన అనంతరం జిల్లా కలెక్టర్ డాక్టర్.ఎస్ వెంకటేశ్వర్ ని తిరుపతి కలెక్టరేట్ నందు కలిసి పుష్పగుచ్ఛాలు సమర్పించి మర్యాద పూర్వకంగా కలిశారు. అన్నమయ్య జిల్లా వాస్తవ్యులైన విక్రమ్ కుమార్ రెడ్డి 2022 గ్రూప్ -1 అధికా రిగా సెలెక్ట్ కావడం జరిగింది. వీరు జెఎన్టీయు అనంతపురం నందు బిటెక్, ఈఈఈ కోర్సులో గోల్డ్ మెడల్ సాధించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఎస్సీల సంక్షేమం,అభ్యున్నతికొరకు తన వంతు బాధ్యతలు నిర్వర్తిస్తానని తెలిపారు.

టిటిడి అన్నప్రసాదం ట్రస్ట్‌కు రూ. కోటి విరాళం

విశాలాంధ్ర-తిరుమల కల్చరల్: చెన్నైకి చెందిన సంసార్ క్యాపిటల్ కంపెనీ ఎండీ సీఈఓ వెంకటేష్ కన్నప్పన్ టీటీడీ ఎస్వీ అన్నప్రసాదం ట్రస్ట్ కు రూ. కోటి టిటిడి అన్నప్రసాదం ట్రస్ట్ కు శుక్రవారం విరాళాన్ని అందజేశారు. ఈ మేరకు డొనేషన్ డిడిని శ్రీవారి ఆలయంలోని రంగనాయకుల మండపంలో అదనపు ఈవో సిహెచ్ వెంకయ్య చౌదరికి దాత అందజేశారు.

జైన్ పండ్ల పరిశ్రమ సీఈవో మృతి

విశాలాంధ్ర- చిత్తూరు: జైన్ మామిడిపండ్ల పరిశ్రమ సీఈఓ సమీర్ శర్మ గుండెపోటుతో మరణించారు. ఆయన మరణం రైతులకు మామిడి పండ్ల పరిశ్రమలకు తీరని లోటు అని పలువురు విచారం వ్యక్తం చేశారు. సందర్భంగా చిత్తూరు నగరంలోని మామిడి భవన్లో సమీర్ శర్మ సంతాప సభ ఏర్పాటు చేసి కలెక్టర్ సుమిత్ కుమార్ ఉద్యానవన శాఖ అధికారులు మధుసూదన్ రెడ్డి, కోటేశ్వరరావు మైక్రో ఇరిగేషన్ ప్రాజెక్ట్ అధికారి బాలసుబ్రమణ్యం, పండ్ల పరిశ్రమల అధినేతలు శివకుమార్, తలపలపల్లి బాబు రెడ్డి, హరీష్ తులసి రెడ్డి ఉమాపతి రమణ ఇతర పరిశ్రమ యజమానులు ఆయన చిత్రపటానికి పూలమాలవేసి నివాళులు అర్పించారు.

తిరుమల నాలుగు మాడ వీధుల్లో టిటిడి ఛైర్మన్ పరిశీలన

విశాలాంధ్ర-తిరుమల కల్చరల్ : ఫిబ్రవరి 4న రథసప్తమి సందర్భంగా తిరుమల మాడ వీధుల్లో జరుగుతున్న ఏర్పాట్లను టిటిడి పాలకమ డలి సభ్యులు, టిటిడి ఈవో జె.శ్యామల రావు, అదనపు ఈవో సిహెచ్ వెంకయ్య చౌదరి, ఇంఛార్జి సివిఎస్వో మణికంఠ చందోలుతో కలిసి శుక్రవారం సాయంత్రం ఛైర్మన్ పరిశీలించారు. తిరుమల మాడ వీధుల్లో భక్తుల సౌకర్యార్థం వేసిన చలువ పందిళ్లను, గ్యాలరీల్లోకి భక్తుల ప్రవేశం, నిష్క్రమణ, అత్యవసర గేట్లను, భక్తులు నడిచే సమయంలో వేడి లేకుండా వైట్ పెయింట్ తదితర ఏర్పాట్లను పరిశీలించారు. గ్యాలరీలలోని భక్తులకు ఎప్పటికప్పుడు పబ్లిక్ అడ్రెస్ సిస్టమ్ ద్వారా సమాచారం చేరవేసేలా ప్రకటనలు ఇవ్వాలని అధికారులకు సూచించారు. భక్తులు గ్యాలరీలోకి ప్రవేశించాక వారికి కావాల్సిన అన్నప్రసాదాలు, తాగునీరు, మజ్జిగ తదితర సౌకర్యాలను క్రమం తప్పకుండా అందించాలని కోరారు. గత అనుభవాల దృష్ట్యా భక్తులు సౌకర్యవంతంగా శ్రీవారి వాహన సేవలను వీక్షించేలా చర్యలు తీసుకోవాలని సూచించారు. తొలుత వాహన మండపానికి చేరుకున్న టిటిడి ఛైర్మన్, పాలక మండలి సభ్యులు, టిటిడి ఈవో, అదనపు ఈవో, తిరుపతి జేఈవో, ఇంఛార్జి సివిఎస్వో, టిటిడి అధికారులు నాలుగు మాడ వీధుల్లో కలియ తిరిగారు. ఈ తనిఖీల్లో టీటీడీ బోర్డు సభ్యులు జ్యోతుల నెహ్రూ, ఎమ్మెస్ రాజు, భాను ప్రకాష్ రెడ్డి, పనబాక లక్ష్మి, ఆనంద్ సాయి, శాంతారామ్, నన్నపనేని సదాశివరావు, నరేష్, నర్సి రెడ్డి, టీటీడీ ఈవో జె.శ్యామలరావు, అదనపు ఈవో సి.హెచ్.వెంకయ్య చౌదరి, జేఈవో వీరబ్రహ్మం, సీవీఎస్వో మణికంఠ చందోలు, సీఈ సత్యనారాయణ ఇతర అధికారులు పాల్గొన్నారు.

ఏపీ అభివృద్ధికి కేంద్రం సహకరిస్తోంది

- విభజన చట్టం హామీలకు సానుకూలంగా స్పందిస్తోంది
- చిత్తూరు పార్లమెంటు సభ్యులు దగ్గుమళ్ల ప్రసాదరావు

విశాలాంధ్ర -చిత్తూరు: ఆంధ్రప్రదేశ్ అభివృద్ధికి కేంద్ర ప్రభుత్వం అన్ని రకాల సహకరిస్తోందని చిత్తూరు పార్లమెంటు సభ్యులు, ఏపీ టిడిపి పార్లమెంటు డిప్యూటీ ఫ్లోర్ లీడర్, దగ్గుమళ్ల ప్రసాదరావు తెలిపారు. విభజన చట్టం హామీల అమలు విషయంలో సానుకూలంగా స్పందిస్తోందిని వెల్లడించారు. ఢిల్లీ పార్లమెంటు బడ్జెట్ సమావేశాలకు హాజరైన ఆయన శుక్రవారం పార్లమెంటు ప్రాంగణంలో మీడియాతో మాట్లాడుతూ ఆంధ్రప్రదేశ్ అభివృద్ధికి కేంద్ర ప్రభుత్వం కట్టుబడి ఉందని తెలిపారు. ఆంధ్రప్రదేశ్ ఎంపీల విన్నపాలను అఖిలపక్ష సమావేశంలో కేంద్ర ప్రభుత్వ పెద్దలు మన్నించారని వివరించారు. బడ్జెట్ సమావేశాల సందర్భంగా తాము కోరిన సమయాన్ని కూడా ఇచ్చేందుకు కేంద్ర ప్రభుత్వం సానుకూలంగా స్పందించిందన్నారు. బడ్జెట్ సమావేశాల సందర్భంగా తామడిగిన ప్రశ్నలకు ప్రశ్నలను పరిగణలోకి తీసుకొని వాటికి సంబంధించి సహాయ సహకారాలు అందించేందుకు ఎన్డీఏ సర్కార్ సిద్ధంగా ఉన్నట్టు చెప్పారు. ఆంధ్రప్రదేశ్ ప్రగతి విషయంలో కేంద్రం ప్రత్యేక శ్రద్ధ వహిస్తున్నట్లు తెలిపారు.

తహశీల్దార్ కుప్పయ్య సేవలు ఎనలేనివి

- జిల్లా కలెక్టర్ డాక్టర్ వెంకటేశ్వర్ ఎస్

విశాలాంధ్ర - తిరుపతి : రెవెన్యూ శాఖకు తహశీల్దార్ కుప్పయ్య సేవలు ఎనలేనివని, వారికి విధులు పట్ల ఉన్న అంకిత భావం చాలా గొప్పదని, సౌమ్యులు అని వారి సేవలను జిల్లా కలెక్టర్ డాక్టర్ వెంకటేశ్వర్ ఎస్ పలువురు కొనియాడారు. శుక్రవారం సాయంత్రం స్థానిక జిల్లా కలెక్టరేట్ సమావేశ మందిరం నందు కుప్పయ్య తహశీల్దార్ పదవీ విరమణ వీడ్కోలు సభ నిర్వహించగా జిల్లా కలెక్టర్, జెసి శుభం బన్సల్, డిఆర్ఓ నరసింహులు, రెవెన్యూ అసోసియేషన్ ప్రతినిధులు, పలువురు కలెక్టరేట్ సిబ్బంది హాజరయ్యారు.కలెక్టర్ మాట్లాడుతూ ఉద్యోగమే దైవంగా పనిచేశారని, తహశీల్దార్ కుప్పయ్య సేవలు ఎనలేనివని, వారికి విధుల పట్ల ఉన్న అంకిత భావం చాలా గొప్పదని, సౌమ్యులు అని వారి సేవలను కొనియాడుతూ వారి శేష జీవితం చాలా ప్రశాంతంగా ఆయు ఆరోగ్యాలతో వారి కుటుంబ సభ్యులతో కలిసి సంతోషంగా జీవించాలని ఆకాంక్షించారు.జెసి మాట్లాడుతూ వారు రెవెన్యూ శాఖలో ప్రోటోకాల్ విభాగం విధులను సమర్థవంతంగా నిర్వహించారని, నమ్మకంగా విధులు నిర్వర్తించారని, వారి సేవలు రెవెన్యూ శాఖకు ఎంతగానో విలువైనవి అని, ఇతరులు వారి పని తీరును ఆదర్శవంతంగా తీసుకోవాలని వారు తెలిపారు. డిఆర్ఓ మాట్లాడుతూ కుప్పయ్య తనకు ఏ విధులు అప్పగించినా బాధ్యతతో, చిత్త శుద్ధితో నిర్వర్తిస్తారని వారి సేవలను కొనియాడారు. రెవెన్యూ అసోసియేషన్ ప్రతినిధులు, కలెక్టరేట్ సిబ్బంది, వారి శ్రేయోభిలాషులు పలువురు మాట్లాడుతూ వారి శేష జీవితం ఆయు ఆరోగ్యాలతో సంతోషంగా ఉండాలని పలువురు ఆకాంక్షించారు.పదవీ విరమణ వీడ్కోలు గ్రహీత కుప్పయ్య మాట్లాడుతూ తాను కండక్టర్‌గా తన ఉద్యోగ ప్రస్థానం ప్రారంభిం చానని, అనంతరం టైపిస్ట్ గా రెవెన్యూ శాఖ నందు విధులు నిర్వర్తించి అంచెలంచెలుగా 40 సం. ల సర్వీసు పూర్తి చేసుకుని నేడు తహశీల్దార్ స్థాయిలో అందరి సహకారంతో, ఆశీస్సులతో మనః సంతృప్తిగా పదవీ విరమణ చేయుచున్నానని, తన ఉద్యోగ ప్రస్థానంలో సహకరించిన ప్రతి ఒక్కరికీ ధన్యవాదాలు తెలిపారు. అనంతరం కలెక్టర్, జెసి, డిఆర్ఓ, తహశీల్దార్లు, పలువురు అధికారులు, సిబ్బంది, శ్రేయోభిలాషులు కుప్పయ్య దంపతులను ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో ఆర్డీఓ తిరుపతి రామ్మోహన్, ఎస్డిసి లు దేవేంద్ర రెడ్డి, రోజ్ మాండ్, సుధారాణి కలెక్టరేట్ ఎ.ఓ భారతి, కలెక్టరేట్ సిబ్బంది, పలువురు తహశీల్దార్లు,రెవెన్యూ అసోసియేషన్ ప్రతినిధులు పాల్గొన్నారు.

తుమ్మలగుంట.. శ్రీ కల్యాణ వేంకటేశ్వర స్వామి ఆలయంలో రథసప్తమి ఏర్పాట్లు

విశాలాంధ్ర -తిరుపతి రూరల్ : తిరుపతి రూరల్ మండలం తుమ్మలగుంట శ్రీ కల్యాణ వేంకటేశ్వరస్వామి వారి ఆలయంలో ఫిబ్రవరి 4వ తేదీన జరిగే రథసప్తమి వేడుకలకు శుక్రవారం నుంచి ఏర్పాట్లు చేస్తున్నారు. రథసప్తమి నాడు స్వామి, అమ్మవార్లు విహరించే సప్త (ఏడు) వాహనాలను వేద పండితుల పర్యవేక్షణలో శుద్ధి చేశారు. గర్భాలయంతో పాటు పరివార దేవతా మూర్తుల ఆలయాలు, వాహన మండపాల్లో శుద్ధి కార్యక్రమాన్ని పూర్తి చేశారు. అలాగే యాగశాల, కల్యాణ మండపంలో వైదిక క్రతువులు నిర్వహించే అవకాశం ఉన్నందున అక్కడ కూడా శాస్త్రోక్తంగా శుద్ధి పనులు పూర్తి చేశారు. రథసప్తమి పర్వదినాన స్వామి వారు ఉదయం నుంచి రాత్రి వరకు ఏడు వాహనాలపై భక్తులను కటాక్షిస్తారు. ఆ మేరకు హారతులు అందించే ప్రదేశాల్లో భక్తుల మధ్య తోపులాట లేకుండా ప్రత్యేకంగా ఏర్పాట్లు చేశారు. ఒక్క రోజు బ్రహ్మోత్సవంగా పిలవబడే రథసప్తమి వేడుకల్లో భక్తులకు ఏలాంటి ఇబ్బంది కలుగకుండా జాగ్రత్తలు తీసుకున్నారు. రథసప్తమి పర్వదినాన ఆలయంలో కూడా భక్తుల తాకిడి పెరిగే అవకాశం ఉన్నందున అందుకు తగినట్లుగా దర్శన ఏర్పాట్లు చేపట్టారు.

విశాలాంధ్ర అక్షరాక్షరం అభ్యుదయం
విలేకరులు కావలెను
విశాలాంధ్ర తెలుగు జాతీయ దినపత్రికలో చిత్తూరు, తిరుపతి జిల్లాల్లో దిగువ తెలిపిన మండలాల్లో పనిచేయుటకు స్థానికంగా ఉన్న అభ్యర్థులు కావలెను. ఇంటర్మీడియట్ ఉత్తీర్ణులై, తెలుగుభాషపై పరిజ్ఞానం ఉండాలి.
పనిచేయవలసిన మండలాలు :
తిరుపతి, నాయుడుపేట, పిచ్చాటూరు, నాగలాపురం, నగరి, డక్కిలి, సదుం, పూతలపట్టు, ఐరాల, తవణంపల్లి, యాదమరి, బైరెడ్డిపల్లె, శాంతిపురం, గుడుపల్లె, చిత్తూరు రూరల్, పాలసముద్రం
గమనిక: ఆయా మండలాల్లో స్థానికులై ఉండాలి
సంప్రదించవలసిన నెంబరు: 94909 52134